ఓమ్

సరస్వత్యై నమః

# భక్తితత్త్వ దర్శనము

(శాండిల్య నారద మహర్షులు)



చర్ల గణపతిశాస్త్రి

ప్రథమ ముద్రణము 1972
ప్రతులు 1000

సర్వహక్కులు రచయితవి

వెల 1-50.

ఎంకాప్రెస్
ఖైరతాబాదు,
హైద్రాబాదు.

# భక్తితత్త్వ దర్శనము

*[మొదటి ప్రకరణము]*

### భక్తి భూమిక

సూ. అథాతో భక్తి జిజ్ఞాసా. (శాండిల్య ౧. ౧.)

సూ. మఱి యింక భక్తి జిజ్ఞాస చేయఁబడుచున్నది.

భజ - సేవాయాం భజ - సేవించుట అను క్రియవలన భక్తి అను పదము ఏర్పడుచున్నది. సర్వేశ్వరుని మనస్సుతోను వాక్కులతోను కర్మలతోను సేవించుట (స్మరణాదినవవిధ భక్తి) యని భావము. సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ (ఆ బ్రహ్మము సత్యజ్ఞానరూపుఁడు అనంతుఁడు (తై. ౨. ౧.) అహంబ్రహ్మాస్మి (నేను బ్రహ్మమునై యుంటిని) తత్త్వమసి (ఆ బ్రహ్మము నీవై యుంటివి) (బృహ. ౧. ౪. ౧౦) సర్వం ఖల్విదం బ్రహ్మ (ఇది యంతయు బ్రహ్మమే) నాన్యతోఽస్తి ద్రష్టా శ్రోతా మంతా విజ్ఞాతా (ఈ బ్రహ్మము కంటె వేఱుగాఁ జూచువాఁడును వినువాఁడును మననముచేయువాఁడును తెలిసికొనువాఁడును లేఁడు) (బృహ. ౩. ౭. ౨౩) ఇత్యాది శ్రుతులు జీవబ్రహ్మలకైక్యమును బోధించుచున్నవి. ఒకరు సేవించువారుగను ఇంకొకరు సేవింపఁబడువారుగను లేరు అని తెలుపుచున్నవి. 'యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మ' ఏ బ్రహ్మమువల్ల ఈ భూతములు పుట్టుచున్నవో దేనిచేఁ బుట్టి జీవించుచున్నవో దేనియందు లయించుచున్నవో దానిని తెలిసికొనుము (తై. ౩. ౧.) అనియు

మానోబహుధా విజాయతే (పుట్టనివాఁడైనను అనేక విధములుగఁ బుట్టుచున్నాఁడు (శ్రుతి) తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి (ఆ జీవబ్రహ్మలలో జీవుఁడు స్వాదువైన కర్మఫలమును భుజించుచున్నాఁడు. ఇతరుఁడైన పరమాత్మ సాక్షిగా నున్నాఁడు. (శ్వేతాశ్వ. ౪. ౬) సర్వస్య వశీ సర్వస్యేశానః సర్వస్యాధిపతిః (అన్నిటిని వశమందుంచుకొన్నవాఁడు అన్నిటికి ఈశ్వరుఁడు అన్నిటికి అధిపతి (బృహ) తమేవ విదిత్వాతిమృత్యుమేతి నాన్యః పంథాః విద్యతేఽయనాయ. ఆ బ్రహ్మమును తెలిసికొని మృత్యువును దాటును మోక్షమార్గమునకు ఆ బ్రహ్మమును తెలిసికొనుటకంటె ఇంకొకమార్గము లేదు. ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః ఆత్మేత్యేవోపాసీత (బృహ. ౨. ౪. ౫. ౬) ఓయి ఆత్మయె చూడఁదగినది వినఁదగినది మననము చేయఁదగినది ఆత్మయనియె ఉపాసింపవలెను. (బృహ. ౨. ౪. ౫. ౬) ఏషహ్యేవానందయాతి (ఇతఁడే ఆనందపెట్టును (తై. ౨. ౭.) సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః (ఆ పరమాత్మ అన్వేషింపఁదగినవాఁడు. అతఁడే విశేషముగా జిజ్ఞాసింపఁదగినవాఁడు) ఛాం. ౮. ౭. ౧) ఇత్యాది శ్రుతులు జీవబ్రహ్మలను భిన్నులనుగను జీవుఁడు దర్శ్వాధులచేతా ఉపాసించువాఁడుగను పరమాత్మ ఉపాసింపఁదగినవాఁడుగను తెలుపుచున్నవి. మమైవాంశో జీవలోకే జీవభూతః సనాతనః (జీవలోకమున సనాతనుఁడైన జీవుఁడు నా యంశమె (గీత. ౧౫. ౭) స్వత క్తం తాను దేవోఽపి సంప్రాప్యానందమక్షయం. పునరావృత్తి రహితం స్వీయ ధామ ప్రయచ్ఛతి (తాను దేవుఁడును తన భక్తునిపొంది ఆనందరూపమైన నాశములేని తిరిగి పుట్టుకలేని తన ధామమును ఇచ్చును) ఇత్యాది శ్రుతులు జీవుఁడు ఉపాసకుఁడు పరమాత్మ యుపాస్యుఁడు అని తెలుపుచున్నవి. ఈ ద్వైత శ్రుతులను అద్వైతులు అద్వైతపరముగ సమన్వయించుచున్నారు.

జీవుఁడు బ్రహ్మముకడు ప్రతిబింబమనియు భ్రాంతిలోనున్న జీవుఁడు తాను ప్రాజ్ఞుఁడనని సర్వభ్రాంతిలోఁబడిన వానివలె సుఖదుఃఖములు పొందుచున్నాఁడే గాని ఆత్మరూపుఁడైన జీవునికి సుఖదుఃఖములు లేవనియు భ్రాంతిపోఁగానే తాను బ్రహ్మముకంటె వేఱుకాదని తెలిసికొనుచున్నాఁడు. ఆ భ్రాంతిలో నున్నవారికే గురువు శాస్త్రాదులు అవసరమని వేదాంతులు. ద్వైతము మందమధ్యమాధికారులకు, అద్వైతము ఉత్తమాధికారికి అని తెలుపుచున్నారు. విశిష్టాద్వైతులు ద్వైతులు జీవబ్రహ్మములు అనాదులనుచున్నారు. ఇట్లే అనేకులు అనేక విధములుగఁ దెలుపుదురు. అథాతో బ్రహ్మ జిజ్ఞాసా అను బ్రహ్మసూత్రమును ఇంక కర్మాధిగమమునకు పిదప బ్రహ్మము అనఁగా నిరస్త దోషుఁడును అసంఖ్యేయ కల్యాణగుణుఁడును అయిన పురుషోత్తముని తెలిసికొనఁ గోరవలయును" అని వ్యాఖ్యానించుచున్నారు. ఏది యెట్లైనను శరీరభాస యున్నంతవఱకు జీవులందఱు భ్రాంతులే గనుక కర్మజ్ఞాన భక్త్యాదుల ద్వారా తమ భ్రాంతిని జీవులు ఎట్లును పోఁగొట్టుకొని భగవదైక్యమును పొందవలసినవారే గనుక మహర్షులు అనేక దర్శనములందే కర్మజ్ఞాన భక్త్యాదులను వివరించి జీవలోకమునకు మహోపకారము చేసియున్నారు. కర్మజ్ఞానములు పూర్వోత్తర మీమాంసలలో వివేచింపఁబడినవి. అవి నా బ్రహ్మసూత్రాది దర్శనములలో విస్తరింపఁబడినవి. భక్తిని శాండిల్య నారదాది మహామునులు తమ దర్శనములలో వివేచించిరి. ఇపుడా దర్శనములు యథాశక్తి వ్యాఖ్యానింపఁబడుచున్నవి.

సూ. అథాతో భక్తిం వ్యాఖ్యాస్యామః (నార. ౧.)

సూ. మఱి యింక భక్తిని వ్యాఖ్యానింతుము.

సూ. సా పరానురక్తిరీశ్వరే (శాం. ౨.)

సూ. భగవంతుని మీఁదఁగల పరమానురాగమె భక్తి.

మూ. సాత్వస్మిన్ పరమ ప్రేమరూపా. (నార. ౨)

సూ. ఈ భగవంతుని మీఁద మిక్కిలి ప్రేమ గలిగియుండుటె భక్తి.

భార్యాపుత్రులు ధనకనకవాహనాది వస్తువులు మొదలైన వానికంటె మిక్కిలి ప్రేమ భగవంతునిమీఁద నుండుటయె భక్తియని భావము.

ఆ. సుతుల హితుల విడిచి చుట్టాల విడిచి యి
ల్లాలి విడిచి బహుబలాళి విడిచి
రాజు హృదయ మిడెను రాజీవనయనుపై
ధనము విడిచి యర్థధనము విడిచి. (భాగవత. ౧. ౪౮౦)

రాజు = పరీక్షిత్తు అర్థధనము = శాంతి.

మూ. అమృతస్వరూపాచ (నార. ౩)

సూ. ఆ భక్తి అమృతస్వరూపమైనది.

జరామరణ రోగాదులనుండి అమృతమెట్లు ముక్తి కలిగించునో అట్లె యీ భక్తి సకలబాధలనుండి ముక్తి కలిగించునది యని భావము. అమృతమనఁగా మోక్షము గూడ అర్థము. సుఖదుఃఖాది ద్వంద్వములనుండి స్వర్గనరకములనుండి జన్మమృత్యు జరాదులనుండి మోక్షము విడుదల కలిగించునట్లు ఈ భక్తియును సుఖదుఃఖాదులనుండి విడుదల కలిగించునని భావము. సకల ద్వంద్వమోక్షమె మోక్షమైనట్లు ఇతర సేవ చేయక భగవత్సేవ అనఁగా భక్తిచేయుటయె మోక్షమనియుఁ దెలియఁదగును.

కం. హరివార్త తెలుఁగు వారికి
హరిపదములు దలఁచువారి కనవరతంబున్

5



హరికథలు వినెడివారికి
మరణాగత మోహ సంభ్రమము లేదనఘా. (భాగ. ౧.౪౦౪)

మ. వినుమంభోజభవుండు మున్ను మదిలో వేదంబు మున్మూడు సె
మ్మిన మందుందలపోసి యింతయుఁ బరామర్శించి మోక్షంబు ద
క్కిన మార్గంబున లేదటంచు హరిభక్తిం జింతసేసెన్ జనా
ర్దను సాక్షాత్కృతి నిర్వికారుఁడగుచున్ దత్త్వార్థ నిష్ఠాత్ముడై
(భాగ. ౨. ౬౫)

సూ. తత్సంస్థస్యామృతత్వోపదేశాత్ (శాండిల్య. ౩)

సూ. భగవంతునియందు సరియైన నిష్ఠగలవానికి అమృతత్వము (మోక్షము) గలుగునని యుపదేశించుట వలన భక్తి స్వరూపము యొక్క జిజ్ఞాస చేయవలసియున్నది.

బ్రహ్మ సంస్థోఽమృతత్వమేతి. (బ్రహ్మమునందు (సమ్యక్-స్థా) సరియైన నిష్ఠగలవాఁడు మోక్షము పొందును (ఛాందోగ్య ౨. ౨౩.౨) అని యుపనిషత్తులోఁ జెప్పఁబడినది. బ్రహ్మమనఁగాఁ బురుషోత్తముఁడు అని భావము.

సూ. జ్ఞానమితిచేన్న, ద్విషతోఽపిజ్ఞానస్య తదసంస్థితేః (శాం. ౪)

సూ. నిష్ఠ (భక్తి) యనఁగా జ్ఞానమని యనరాదు. అట్లన్నచో ద్వేషించువానికున్న జ్ఞానమునకు ఆ నిష్ఠ కనిపించవలసివచ్చును అట్లు కనిపించక పోవుటవలన అట్లనరాదు.

ఇక్కడ జ్ఞానపదము ధర్మార్థ కామరూప త్రివర్గవిషయిక జ్ఞానపరము. అట్టి జ్ఞానముగల హిరణ్యకశిపాదులకు భగవన్నిష్ఠ భక్తి కనిపించక పోవుటవలన భక్తి యనఁగా జ్ఞానమనరాదని భావము. కనుకనే ప్రహ్లాదునికి వర్గత్రితయము బోధింపఁబడెను. వాస్తవమునకు

6



సర్వంఖల్విదంబ్రహ్మ. అంతయు భగవత్స్వరూపమే అనునదే జ్ఞానమన్నచో అట్టి జ్ఞానముగలవానికి ద్వేషమెయుండదు. అపుడా జ్ఞానికి భక్తునికి బాహ్యరూపములోనె గాని అంతస్సులో భేదము గలుగదని తెలియవలయు. కనుకనె "తనయందు సకలభూతములందు నొకభంగి సమహితత్వంబున జరుగువాఁడు (భాగ. ౭. ౧౧౫) అని భక్తుఁడైన ప్రహ్లాదుఁడు జ్ఞానిగా వర్ణింపఁబడెను. విష్ణుఁడింతియకాని వేఱొండు లేదని యొత్తి నగుచుండు నొక్కచోట "ప్రహ్లాదునికి సర్వము విష్ణుమయముగానే తోఁచినది" విశ్వమంతుఁ గన్న విన్న యర్థములందు వస్తుదృష్టిఁజేసి వాంఛయుడఁడు. (భాగ. ౭. ౧౧౭) అతనికి సర్వము విష్ణుమయముగానె గాని వస్తువుగా తోఁచలేదు.

సూ. తయోపక్షయాచ్చ. (శాం. ౫)

తా. అది (భక్తి) చే జ్ఞానము క్షయము బొందుట వలనను నిశ్చయముగా జ్ఞానముగాదు.

జ్ఞానము = త్రివర్గవిషయిక జ్ఞానము. కేవల శుష్కశాస్త్రజ్ఞానము కనుకనే ప్రహ్లాదుఁడు ఇట్లనియెను.

కం. చదివించిరి నను గురువులు
చదివితి ధర్మార్థముఖ్యశాస్త్రంబులు నేఁ
జదివినవి గలవు పెక్కులు
చదువులలో మర్మమెల్ల జదివితిఁ దండ్రీ"

అని చెప్పి.

మ. తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్ముఁడౌ హరిన్ నమ్మి స

జ్ఞానులై యుండుట కప్రమంచునదంతయున్ సత్యంబు నైతోత్కృష్టము అనియు, "దేవదేవుని చింతించు దినము దినము, చక్రపాణిని ప్రకటించు చదువు చదువు" అని చెప్పెను.

సూ. ద్వేష ప్రతిపక్షభావాత్ రసశబ్దాచ్చ రాగః (శాం. ౬)

సూ. ద్వేషమునకు విరోధియైనదగుటవలనను రసశబ్దముచే తెలియబడినదగుటవలనను భక్తి రాగస్వరూపమైనది.

రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి (తై. ౨. ౭) రసమును పొంది యితడు ఆనందముగలవాడగును."

క౦. హరిముఖకమలముఁ జూచుచుఁ
దరుణి యొకతె రెప్పవిడక తనియక యుండెన్
హరిపదకమలముఁ జూచుచు
మరగి తనివిలేని మునిమాడ్కి నరేంద్రా.

(భాగ. ౧౦. పూ. ౧౦౬౪)

ఇట గోపికకుండు భక్తి రాగరూపముగా నున్నదని గ్రహింపవలయునని భావము.

సూ. న క్రియా కృత్యనపేక్షణాత్ జ్ఞానవత్ (శాండిల్య. ౧. ౭)

సూ. కర్తయొక్క ప్రయత్నమును అపేక్షించునది గాన జ్ఞానమువలె భక్తి యాచరణరూపమైనది కాదు.

మ. ఘనులై యెవ్వని పాదపంకజపరాగ ధ్యానసంప్రాప్తయో
గ నిరూఢత్వముచే మునీంద్రులు మహాకర్మంబులం బాసి యం
ద నిరోధంబులు లేక విశ్వంబులన్ దర్శింతు రాదిత్య శో
భను డెట్లుండినరుం డెఱుంగక కలవే బంధంబు లుర్వీశ్వరా

(భాగ. ౧౦. పూ. ౧౧౧౦)

ఆ. మఱికే సర్వకర్మల్ నా, కర్పించి మత్పరుండవై
బుద్ధియోగ మాశ్రయించి, నన్నెపుడు నెంచుమీ.
(నా తెనుఁగుగీత ౧౮ ౫౭)

సూ. అత ఏవ ఫలానంత్యం (శాండిల్య. ౧. ౮.)

సూ. కనుకనే భక్తిఫలము అనంతమైనది.

కం. హరి భగవంతుఁ డనంతుఁడు
కరుణాంబుధి సృష్టికార్య కారణహేతు
స్ఫురణుం డవ్యయుకంటెం
ఎరుఁగెవ్వఁడు లేఁడు తంత్రి పరికింపంగన్

అనంతుఁడైన పరమేశ్వరుని పొందుటయె భక్తికి అనంతఫలమని భావము.

ఆ. సర్వభూతములందున్న, యాత్మను నేనె యర్జునా!
నేనె ప్రాణులకాదిని, నేనె మధ్యము నంతమున్
(నా తెనుఁగుగీత ౧౦. ౨౦)

అనియును గీత చెప్పుచున్నది

సూ. తద్వతః ప్రపత్తి శ్రుతాచ్చ నజ్ఞాన మితర ప్రపత్తివత్.
(శాండిల్య. ౧. ౮.)

సూ. జ్ఞానవంతుఁడును భగవంతుని శరణంమనని చెప్పుటచేత నే ఇతరులను పొందుటవలె జ్ఞానము భక్తిరూపము గాదు.

ఆ. ఎన్నో జన్మలంచివరన్, సర్వంబు పరమేశుఁడే.
అంచు జ్ఞానులెననుంగాంతు. రామహాత్ముల దుర్లభుల్.
(తెనుఁగు గీత ౭. ౧౯)

౫. ఆయా కోర్కెన్ జ్ఞానహీనుల్, స్వస్వప్రకృతి పిదప
    యాయా నియమముల్ పొంది, సేవింతురన్యదేవతల్
(తెలుగు గీత ౭. ౨౦)

మూ. యల్లబ్ధ్వా పుమాన్ సిద్ధో భవతి, అమృతో భవతి తృప్తో భవతి. (నారద. ౪.)

తా. ఆ భక్తినిపొంది పురుషుడు కార్యసిద్ధిని పొందును. అమృతుడగును తృప్తుడగును.

౬. ఇంతుకమాయలేక మదినెప్పుడు మాయని భక్తితోడ న
    ర్తించుచు, నెవ్వఁడేని హరిదివ్య పదాంబుజ గంధరాశి సే
    వించు, నతండెఱుంగు నరవిందభవాదులకైన దుర్గమై
    దంచితమైన యా హరి యుదార మహోన్నత కర్మమార్గముల్
(భాగ. ౧. ౬౪)

మూ. యత్ప్రాప్య న కించి ద్వాంఛతి న శోచతి న ద్వేష్టి న రమతే నోత్సాహీ భవతి. (నార, ౫)

తా. ఆ భక్తిని పొంది యింకేమియుఁ గోరఁడు దుఃఖింపఁడు ఎవరిని ద్వేషింపఁడు ఇతరమైనదానిచే సంతోషింపఁడు ఇంక దేనిని పొందుటకు ఉత్సహింపఁడు.

సీ. శ్రీవల్లభుఁడు దన్నుఁ జేరినయప్పుడే
        తెలిసి కాంద్ర చెవ్వరిఁ జేరమంచు
    అమరారి తన్ బ్రోలవాడిన యప్పుడే
        నసుర భావుకతోడ వాదమంచు
    భక్త వత్సలుఁడు సంభావించినప్పుడే
        నరభావమలకు నూటుకలు మంచు

సురవంద్యుఁ దనలోనఁ జూచినట్టివాఁ
చొక్కి సమస్తంబుఁ జూడ మఱచు.

తే. హరిపదాంభోజ యుగచింతనామృతమున
నంతరంగంబు నిండినట్టి నరుఁడు
నిత్య పరిపూర్ణుఁడగుచు నన్నియును మఱచి
గడపు రేయును బవలును జడునిభంగి

(భాగ. ౭. ౧౨౨)

అను. హర్షింపక ద్వేషింపక, కుందక కోర్కెపూనక
శుభాశుభ ఫలంబులన్, వీడు భక్తుడె మత్ప్రియుఁడౌ.

(గీత. ౧౨. ౧౭)

సూ. యత్ జ్ఞాత్వా మత్తో భవతి స్తబ్ధో భవతి ఆత్మారామో భవతి.

(నారద. ౬)

సూ. ఆ భక్తిని పొంది తన్మయుఁడగును శాంతుఁడగును ఆత్మయందె విహరించువాఁడగును.

శా. పానీయంబులు ద్రావుచున్ గుడుచుచున్ భాషించుచున్ హాసలీ
లా నిద్రాదులు సేయుచుం దిరుగుచున్ లక్షించుచున్ సంతత
శ్రీ నారాయణ పాదపద్మయుగళీ చింతామృతాస్వాద సం
ధానుండై మఱచెన్ సురారిసుతుఁ డేతద్విశ్వమున్ భూవరా!

(భాగ. ౭. ౧౨౪)

సూ. సా న కామయమానా నిరోధరూపత్వాత్ (నార. ౭)

సూ. భక్తి త్యాగరూపమైనది గాని కోరికలతోఁ గూడినది గాదు.

భక్తులు ధన, సంతతి, స్వర్గాదులనేగాక మోక్షమునుగూడ కోరరాదు. కోరికలతోఁ గూడినది యుత్తమ భక్తి గాదు. యథార్థ భక్తులు సాలోక్యమును (సమాన లోకప్రాప్తిని) సార్ష్టి (సమానైశ్వర్య ప్రాప్తిని) సామీప్యమును (సమీపముందుండుటను) సారూప్యమును (సమానరూపమును) సాయుజ్యమును (సమానిలయప్రాప్తిని) ఇచ్చినను గాని కోరరని కపిల భగవానుఁడనెను

సూ. నిరోధస్తు లోకవేద వ్యాపార న్యాసః (నార. ౮)

సూ. త్యాగమనఁగా లౌకిక వైదిక వ్యాపారములను విడిచి పెట్టుట.

సీ. నీ పాదకమలంబు నమ్మి డగ్గఱఁగాని
తరలిపోవంగఁ బాదములు రావు
నీకు దాస్యంబు సేత వంటి తీవఁగాని
ఒక్కపనికి హస్తములు పారవు
నీ భాగమృతధార నిండఁ గ్రోలఁగఁ గాని
చెవు లన్యభాషలు చేరి వినవు
నీ సుందరాకృతి నియతిఁ జూడఁగఁ గాని
చూడ వన్యంబులఁ జూడ్కి కవలు.

గీ. నిన్ను గాని పలుకనేరవు మా జిహ్వ
లొల్లవముమఁ బలుకనోడనీవు
మా మనంబులెల్ల మఱిఁగించి రొంగిలి
తేమి చేయువారమింకఁ గృష్ణ.

(భాగ. ౧౦. పూ. ౯౯౨)

మూ. తస్మిన్ననన్యతా తద్విరోధిషూదాసీనతా చ. (నార. ౯)

మూ. పరమేశ్వరుని యందే యేకత్వమగుటయు ఆ పరమేశ్వర విరోధభావములందు అంటి ముట్టకుండుటయును త్యాగమనఁబడును.

మూ. అన్యాశ్రయాణాం త్యాగోऽనన్యతా. (నార. ౧౦)

మూ. పరమేశ్వరునిగాక మిగిలిన యాశ్రయములను విడుచుటయే యేకత్వమగుట యనఁగా.

మూ. లోకే వేదేషు తదనుకూలాచరణం తద్విరోధిషూదాసీనతా. (నార. ౧౧.)

మూ. పరమేశ్వరభావములకుఁ బ్రతికూలమైన భావములందు అంటి ముట్టకుండుట యనఁగా లౌకిక వైదికాది కర్మలలో భగవత్తత్త్వమునకు అనుకూలమైన యాచరణ చేయుటయే.

ఇది మొదటి ప్రకరణము

# భక్తితత్త్వ దర్శనము
## రెండవ ప్రకరణము
### భక్తి వివరణ

సూ. సాముఖ్యాదితరాపేక్షితత్వాత్ (శా. ౧౦)

సూ. జ్ఞానము యోగము మొదలగునవి భక్తికి అంగములుగా అపేక్షింపఁబడుటవలన ఆ భక్తియే ముఖ్యమైనది.

సూ. ప్రకరణాచ్చ (శాం. ౧౧)

సూ. ప్రకరణమునుబట్టియు భక్తియే ముఖ్యమైనది. ఛాందోగ్యోపనిషత్తులో "ఆత్మైవేదం సర్వమితి స వా ఏష ఏవం పశ్యన్నేవం మన్వాన ఏవం విజానన్నాత్మరతి రాత్మక్రీడ ఆత్మమిథున ఆత్మానందః స స్వరాడ్ భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి. (ఛాం. ౭. ౨౫. ౨)

'ఇది సర్వమాత్మ యిట్లుగను'

మధు. ఎవ్వఁడిట్టులఁ గాంచుచు నిట్టులఁ దలంచుకొనుచు
ఆత్మనే విహరించుచు నాత్మనే యాడుకొనుచు
ఆత్మనే సంగమించుచు నాత్మనానందపడునో
వాఁడె స్వారాట్టు. సర్వవిశ్వముల స్వేచ్ఛగఁ జరించు.

నా ఉపనిషత్సుధ

(ఛాం. ౭. ౨౫. ౨)

సూ. దర్శనఫలమితి చేన్న తేన వ్యవధానాత్ (శాం. ౧౨)

సూ. ఆ యుపనిషత్తులో భక్తికి ఫలముగా స్వారాజ్యసిద్ధి చెప్పఁబడలేదు. దర్శనమునకే (అనఁగా జ్ఞానమునకే) ఫలముగాఁ జెప్పఁబడెనన్నచో అప్పుడు దర్శనవాచకపదముతో వ్యవధానము ఉండుట

వలన ఆ స్వారాజ్యసిద్ధి భక్తికే ఫలము. ఛాందోగ్యమ్ ఆత్మానంద ! స్వరాడ్ భవతి అని స్వరాడ్ పదము ఆత్మానందపరము. దగ్గఱగా నుండు టచే ఆ స్వారాడ్సిద్ధి భక్తియేయని భావము.

సూ. దృష్టత్వాచ్చ (శాం. ౧౩)

లోకములో జ్ఞానము అంగముగాను భక్తి అంగిగాను అనఁగ ముఖ్యముగాఁ జూడఁబడుటవలనను భక్తియే ముఖ్యమైనది.

సూ. అతఏవ తదభావాద్వల్లవీనాం (శా. ౧౪)

సూ. భక్తి ముఖ్యము జ్ఞానము అంగము కనుకనే జ్ఞానము లేక పోవుటవలనను గోపికలకు ముక్తి కల్గెను.

గీ. ఎన్నొ యవతారములు పరమేశ్వరునకు
భువన కళ్యాణకరములై పొలుచుఁగాక
గోపులకు గోపకులకు గోపికలకును
గృష్ణుఁడేగాక ముక్తి నింకెవఁ డొసంగె.

(శ్రీ శ్రీకృష్ణ హృదయామృతము ౧౬)

సీ. భరతాతులార ! మద్భక్తిలేశములను
వదరు మోక్షానంద భాగ్యకంబు
ఘనతపోవ్రతదాన సత్కర్మముల ముక్తి
కలుగంగనేరదు.

(భాగ. ౧౧. ౯. ౧౮౧)

సూ. భక్త్యా జానాతీతి చేన్నాభిజ్ఞప్త్యా సాహాయ్యాత్.

(శాం. ౧౫)

సూ. 'భక్తిచేఁ దెలిసికొనుచున్నాఁడు' అని గీతలోని వాక్యమునుబట్టి భక్తి సాధనముగుముగదా అన్నచో— 'భక్త్యామామభిజానాతి' అని గీతలో అభిజానాతి' అని చెప్పుటచే ఆ భక్తి అభిజ్ఞప్తిగా పూర్వపు జ్ఞానమును గుఱించి చెప్పుటచే మొదట జ్ఞానము సాధనముగాను భక్తిని ఫలముగాను చెప్పుచున్నది గాన భక్తి అంగిరూ యగును.

మూ. ప్రాగుక్తంచ.

సూ. ఈవిధముగా జ్ఞానమును అంగముగాను భక్తిని అంగిగాను ఇదివరలో గీతావులలోఁ జెప్పఁబడెనుగూడ.

ఆ. బ్రహ్మంబయి ప్రసన్నుండై, విచారింపఁడు గోరఁడు
సర్వభూతములందుసముండై, మత్పరాభక్తి నొందును.
(నా తెనుఁగు గీత ౧౮- ౫౪)

ఇందులో మొదట జ్ఞానము సాధనముగాను భక్తిని పొందదగిన దానినిగాను చెప్పఁబడెనని భావము.

మూ. ఏతేన వికల్పోఽపి ప్రత్యుక్తః

సూ. దీని జ్ఞానము భక్తులు రెండును ఒకప్పుడు అంగిగాను ఒకప్పుడు అంగముగాను అగునన్నచో అను ముఖ్యయోర్ధతియును నిరసింపఁబడినదే యగునది.

మూ. దేవభక్తిరితరస్మిన్ సాహచర్యాత్    (శాం. ౧౮)

సూ. గురుభక్తితో సాహచర్యమువలన దేవభక్తియు ఇతర దేవుని విషయకమైన భక్తిని బోధించునదియగు.

'యస్య దేవే పరాభక్తిః యథా దేవే తథా గురౌ' ఎవనికి దేవునియందు గొప్ప భక్తి యుండునో ఎట్లనఁగా దేవునియందు వలె గురువునందును. (శ్వేతా. ౬. ౨౩) అను చోట గురుభక్తితో సాహచర్యముగా చెప్పఁబడుటలో దేవ భక్తియు ఇతర దేవతాభక్తిని బోధించునని భావము'

సూ. యోగస్తూభయార్థ మపేక్షణాత్ ప్రయాజవత్.

(శాం. ౧౯)

సూ. జ్ఞానభక్తుల కుపకారకముగా అపేక్షించుటవలన ప్రయాజము భావించేయాగమునకు తక్కిన దీక్షలు అంగమైనట్లు జ్ఞానభక్తులు రెంటికి యోగము అంగము.

యోగమునఁగా చిత్తవృత్తులను నిరోధించుట.

సూ. గౌణ్యాతు సమాధిసిద్ధిః (శాం. ౨౦)

సూ. గౌణభక్తిచేతనే సమాధి సిద్ధించును. (యోగ. )

'ఈశ్వరప్రణిధానాద్వా' ఈశ్వరధ్యానము వల్లనైనను ఆ సమాధి సిద్ధించును. అను యోగసూత్రములో చెప్పఁబడిన ధ్యానము సగుణభక్తి లోనిదే. దానిచేతనైతే సమాధి సిద్ధికలుగునని భావము.

సూ. హేయా రాగత్వాదితి చేన్న

ఉత్తమాస్పదత్వాత్ సంగవత్. (శాం. ౨౧)

సూ. 'విషయరాగము' యోగశాస్త్రములో చెప్పఁబడిన పంచక్లేశములలోనిది గాన హేయముగదా అన్నచో ఈ రాగము పరమేశ్వరుని ఆశ్రయించినదగుటవలన సత్సంగమువలె గ్రాహ్యమె గాని దుస్సంగమువలె త్యాజ్యముగాదు.

సూ. తదేవ కర్మిజ్ఞానియోగిభ్య ఆధిక్యశబ్దాత్.

భక్తి సర్వశ్రేష్ఠము తమకనే కర్ములకంటెను జ్ఞానులకంటెను యోగులకంటెను భక్తుఁడు శ్రేష్ఠుఁడని అధికశబ్దప్రయోగము వలనఁ దెలియఁబడెను.

"తపస్విభ్యోఽధికో యోగీ, జ్ఞానిభ్యోఽపి మతోఽధికః, కర్మిభ్యశ్చాధికో యోగీ, తస్మాద్యోగీ భవార్జున" 'యోగి తపస్వులకంటెన్.

జ్ఞానులకంటె శ్రేష్ఠుఁడు, కర్మిష్ఠులకంటె శ్రేష్ఠుఁ, డందుచే గమ్ము యోగివి' యోగినామపి సర్వేషాం, మద్గతే నాంతరాత్మనా శ్రద్ధావాన్ భజతే యో మాం, స మే యుక్తతమో మతః

(గీత, ౬. ౪౭. ౪౭)

"అందఱు యోగులలోన నన్నుఁ జొందుచునన్నున్
శ్రద్ధతోఁ గొల్చువాఁడు, వాఁడె యోగివరుండగున్"

(నా తెలుఁగుగీత ౬. ౪౭. ౪౭.)

సూ. ప్రశ్న నిరూపణాభ్యా మాధిక్యసిద్ధేః (శా. ౨౩)

తా. అర్జునుని ప్రశ్నచేతను భగవానుని నిరూపణము చేతను భక్తికి ఆధిక్యము సిద్ధించుట వలన భక్తియే శ్రేష్ఠము.

ప్రశ్న నిరూపణములచేత సంక్రాంతమైన యధ్యాయములో భక్తి సర్వశ్రేష్ఠమని గీతలోఁ జెప్పఁబడెనని భావము.

సూ. నైవ శ్రద్ధాతు సాధారణ్యాత్ (శా. ౨౪.)

తా. శ్రద్ధయే భక్తిరూపమైనది కానేకాదు. అది కర్మాదులకు సాధారణ గుణమైనది.

ఈశ్వర భక్తిమాత్రము అట్టిదిగాదని భావము.

సూ. తస్యాం తత్త్వే చానవస్థానాత్. (శా. ౨౫.)

తా. శ్రద్ధయందు భక్తిత్వమున్నచో అనవస్థాదోషము వచ్చును.

"శ్రద్ధావాన్ భజతే యో మాం" శ్రద్ధగల యెవ్వఁడు నన్ను భజించునో. గీత. అని శ్రద్ధ భక్తికి అంగమని చెప్పఁబడెను. ఆ శ్రద్ధ భక్తియు అగుచున్నచో అంగమైన శ్రద్ధయగుఁగా చేను. అదియు భక్తియే యైనచో దానికి అంగాంగ శ్రద్ధ అంగమని దానికి అంగాంగ

శ్రద్ధ యొకటియని యిట్లు అనంతముగా, చెప్పవలసి వచ్చును గాన అనవస్థాదోషము వచ్చును. అందుచే శ్రద్ధయు భక్తియు ఒకటిగావు

సూ. బ్రహ్మకాండంతు భక్తౌ తస్యానుజ్ఞానాయ సామాన్యాత్ (శా. ౨౬)

సూ. శ్రుతిలోఁ జెప్పఁబడిన బ్రహ్మకాండము భక్తివిషయక మైనది. బ్రహ్మకాండము అజ్ఞాతవిషయమును దెలుపునట్లె మిగిలిన రెండు కాండములు అజ్ఞాత విషయమునె తెలుపుటలో సమానమె కాన అవి జ్ఞానమునె తెలుపుచున్నవనరాదు.

జ్ఞానమాత్రము చేతనే దానిని జ్ఞానకాండమని యన్నచో ధర్మజ్ఞానమును గలిగించు కర్మకాండమును గూడ జ్ఞానకాండమని యన వలసివచ్చును. భక్తిని దెలుపుటకై ఆరంభింపఁబడుటచే బ్రహ్మకాండమును భక్తికాండమనియె యనవలయునని భావము.

సూ. బుద్ధిహేతు ప్రవృత్తి రావిశుద్ధే రవఘాతవత్. (శా. ౨౭)

సూ. వియ్యమునుండి పొల్లు విడిపోవు వఱకు రోఁకటిపోటు అవసరమైనట్లు అంతఃకరణము విశుద్ధమగునంతవఱకు బ్రహ్మజ్ఞానమునకుఁ గారణములైన శ్రవణమననాది సాధనములు మాటిమాటికి ఆచరించుచునే యుండవలయును.

సూ. తదంగానాంచ (శా. ౨౮.)

సూ. శ్రవణమననాదులకు అంగములైన గురుసేవయు, శాస్త్రవిచారము, శమదమాది సాధనములుగూడ అంతఃకరణశుద్ధి యగునంత వఱకు చేయుచునేయుండవలెను.

సూ. భవతు నిశ్చయదార్ఢ్యా దూర్ధ్వం శాస్త్రరక్షణం.
(నారద. ౧౨.)

సూ. పరమేశ్వరునియందు అత్యంత ప్రేమగలిగినప్పటికిగూడ శాస్త్రరక్షణకై శాస్త్రోక్త కర్మను ఆచరించుచునే యుండవలయును.

"శాస్త్రంబది ప్రమాణంబు కార్యాకార్య వివేచనన్ శాస్త్రోక్తమునెరింగి, కర్మల చేయఁగాఁదగున్" అని గీత. (౧౬. ౨౪.)

సూ. అన్యథా పాతిత్య శంకయా.

సూ. శాస్త్రోక్త కర్మను పాలింపకున్నచో ఆ భగవద్భక్తుడు కూడ పడిపోవుట సంభవించును.

"శాస్త్ర విధిన్ విడచిపెట్టి, కామకు లోఁగిచేయునతఁడు సిద్ధిని పొందఁడు, సద్గతిన్ సౌఖ్యమొందఁడు. (శ్రీ. గీత. ౧౬. ౨౩.)

సూ. లోకోఽపి తావదేవ కింతు భోజనాదివ్యాపార స్త్వాశరీరధారణావధి. (నారద. ౧౪.)

సూ. లౌకికకర్మకూడ (వైదికకర్మతోపాటు) బాహ్యజ్ఞాన మున్నంతవరకే. కాని భోజనాది వ్యాపారమైతే శరీరమున్నంత వరకు నుండును.

(ఇది రెండవ ప్రకరణము)

## భక్తితత్త్వ దర్శనము
## మూఁడవ ప్రకరణము
### భక్తి లక్షణములు

సూ. తల్లక్షణాని వాచ్యన్తే నానామత భేదాత్.
(నారద. ౧౫.)

సూ. ఆయా మహర్షుల మతభేదము ననుసరించి భక్తిల క్షణములు చెప్పఁబడుచున్నవి.

సూ. పూజాదిష్వనురాగ ఇతి పారాశర్యః. (నార. ౧౬.)

సూ. పూజాదులందు అనురాగమే భక్తియని వ్యాసుఁ డనెను.

"శ్రీ విష్ణోర్దర్శనం యేతు ప్రకుర్వన్తి నరా భువి, తే యాన్తి శాశ్వతం విష్ణోరానందం పరమం పదం" (విష్ణురహస్య)

"ఏ మనుష్యులు శ్రీ విష్ణువును అర్చింతురో వారు శ్రీ విష్ణువు యొక్క శాశ్వతానందరూపమైన పరమపదమును పొందుదురు".

సూ. కథాదిష్వితి గర్గః (నార. ౧౭.)

సూ. దైవ కథలందు అనురాగమే భక్తియని గర్గుఁడు.

సూ. ఆత్మరత్యవిరోధేనేతి శాండిల్యః. (నార. ౧౮.)

సూ. ఆత్మానందమునకుఁ ప్రతికూలముగాని విషయములందు అనురాగము భక్తియని శాండిల్యుఁడు.

### భక్తి లక్షణము

సూ. నారదస్తు తదర్పితాఖిలాచారితా తద్విస్మరణే పరమ వ్యాకులతేతి. (నార. ౧౯.)

సూ. నారదుఁడైతే భగవంతునికిఁ దనసమస్త కర్మలను అర్పించుచు ఆ భగవంతుని విస్మరించినచో మిగుల వ్యాకులత్వమును పొందుటయే భక్తియనెను.

"కావున నిల్లనేల, నన్ స్మరింపుము పోరుము" నా కర్పింప మనో
బుద్ధుల్, నన్నుఁగాంతు వనశ్యముస్.
(శ్రీ తెలుగు గీత ౮. ౭)

సూ. అస్త్యేక మేవం. (నార. ౨౦)

వ్యా. ఇందుకేకమైన నిదర్శనములున్నవి.

సూ. యథావ్రజగోపికానాం. (నార. ౨౧)

వ్యా. గొల్లపల్లెలోని గోపికల భక్తి యిట్టిది.

ఆయని గోపికాంగనలెల్లఁ గాని నిరంతర మత్సరత్వము చేయుచున్న
మీకుఁ బ్రతిచేయుచుండుటైన నేరన్ నాయనఁగొల్చు మానసము
ప్రత్యుపకారముగాఁ దలంచి నాయాయుట దప్పుగాఁ గొనక నాయెడ
నార! కృపన్ కరుణింపరే.
(భాగ. ౧౦. పూ. ౧౦౫-౨)

శా. రమ్మాయుద్ధవ! గోపకామినులు నాకాకన్ విరహించుచున్
నమ్మోహంబున నన్నియున్ మఱచి నా చందంబునంగుందిరో
నమ్ముచ్ నమ్మిన వారి డిగ్గవిడువన్ ధర్మంబుగాదంచు నే
రమ్మా ప్రాణము లెల్లయున్ విడిచిరో ప్రోత్కృష్టయోగాగ్నులన్

కం. శ్రీకర మొల్లకన నా
లోకింతు ప్రసన్నులగుదు లోఁబడి కరుణా
లోకనములఁ బోషింతును
నాకాంక్షితరక్షణములు నైసర్గికముల్.
(భాగ. ౧౦ పూ. ౧౪ ౫౮)

౯. కావున్ బ్రహ్మ గోపికల వల్లభులౌన స్మరించరాదె ము
న్నీ పురిలోపలన్ మునులనేల స్మరించెదరైన నిశ్చలుల్
తేరుఁగాదె యామునఁగ డెందిడి భాగ్యము సంతతంబు నీ
గోపకుమారుఁ డొంద మను గోపకుమారికలేమి చేసిరో

౧౦. గోపాలకృష్ణులోదను. గోపాలనవేళలందుఁ గూడియుండునా
గోపాల వెంటవస్తులో. గోపాలురదైన దిట్టి గుడు రుచిగంటే.
(భాగ. ౧౦. పూ. ౧౨౨౪)

సూ. తత్రాపి న మాహాత్మ్యజ్ఞాన విస్మృత్యపవాదః (నార. ౨౨)

వ్యా. గోపికల భక్తి విషయములోఁ గూడ 'గోపికలకు భగవంతునియందుఁ గేవల ప్రేమయేగాని భగవంతుని మాహాత్మ్యజ్ఞాన విస్మృతియుండునని యపవాదము చెప్పరాదు.

మ. పతులన్ బిడ్డల బంధులన్ సతులఁ బాటించుటే ధర్మ ప
ద్ధతి యానందుని దేహధారులకుఁ ధర్మజ్ఞ! చింతింపుమీ
పతిపుత్రాదిక కామము ల్విడుచుచున్ భావిల్లు నీయందుఁ ద
త్పతి పుత్రాదిక బాంధవుండవని సంభావించు టర్హంబు తే.
(భాగ. ౧౦. పూ. ౮౮౦)

ఇందులో గోపికలు శ్రీకృష్ణుఁడు పతిపుత్రాది సర్వస్వరూపుఁ డను జ్ఞానస్మృతి గలదని తోఁచుచున్నది కద్దు.

ఆ. వె. వనజనేత్ర నీదు వాలంపు స్మృతిఁ
మలసితిమి గూఁడ దోయజాక్ష!
మనువు మనుచు చెప్పు మాకాంత నీ పాద
కమలములకుఁ గోరుగాదె కృష్ణ. ౧౦.
(భాగ. ౧౦. పూ. ౮౮౪)

కం. అమరులఁ గాచిన పారిజ్రియఁ
గమలేక్షణ నీవు నేఁడు కరుణ నభయ హ
స్తము మాయురముల శిరములఁ
బ్రమదంబున నిడుము మూర్ఖపాల్పడకుండన్.

(భాగ. ౧౦. పూ. ౧౦౦౨)

కం. కటిఁజుట్టు కొంగుఁ జెర్చుచు
నటులై నర్తిల్లి గోపికల వడిఁ గృష్ణుండై
యుట్టులఁబడ విహ్వలములై క్రిం
దట జాముస నేమినోలికమ్మరి!

(భాగ, ౧౦-౨౦)

సూ. తద్విహీనం జారాణామివ (నార. ౨౩)

సూ. భగవంతునియందు అనుజ్ఞానము లేకుండఁ జేయునట్టి యటు వంటి ప్రేమ జారుల ప్రేమవంటిదే యగును.

సూ. నాస్త్యేవతస్మిం స్తత్సుఖ సుఖిత్వం (నార. ౨౪)

సూ. జారుల ప్రేమలోఁ గేవలము తమ సుఖమునంతే చూచు కొనుటయేగాని తమకుఁ బ్రేమాస్పదుఁడగువాని సుఖంపఁగా వాని సుఖమును జూచి సుఖించుట యనునది యెప్పుడును ఉండదు.

క. ఘోషభూమి వెదకి గోవుల మేపంగ
నిరజాక్షమైన నీ పదములు
గనవు కెలు రాతి కనుఁగొన్నఁ యని
తలఁగు మా మనములు దలఁతుయము!

(భాగ. ౧౦. పూ. ౧౨౬౩)

ఇట్టి గోపికలు కృష్ణుని సుఖమునకు సుఖించుటవల్ల వారి ప్రేమ నిర్మలము.

సూ. సా తు కర్మజ్ఞాన యోగేభ్యో౽ప్యధికతరా. (నార. ౨౫)

సూ. ఆ భక్తియే కర్మజ్ఞానయోగములకంటెకూడ మిగుల శ్రేష్ఠమైనది.

వేదాలచే, దపముచే, దానంబులచే నిష్టచే
నిట్టివేసమునన్ నాను, వీరిట్లు చూచినట్లుగా,
అనన్యభక్తిచేతనే, నరిగా నీవ్విధముగాన్ నన్
దెలియుటకు, జేరగ, తత్త్వంబునను జూడవల్లును.
(శ్రీ తెనుగుగీత ౧౧. ౫౩. ౫౪)

సూ. ఫలరూపత్వాత్ (నార. ౨౬)

సూ. కర్మజ్ఞానాదులు భగవత్ప్రాప్తిసాధనములును భక్తిఫలరూపమును గాన ఆ భక్తియే శ్రేష్ఠమైనది

సూ. ఈశ్వరస్యాప్యభిమాన ద్వేషిత్వాత్ దైన్య ప్రియత్వాచ్చ.
(నార. ౨౭)

సూ. ఈశ్వరుడు (మేమింతవారమని) కర్మాదులయందభిమానముగల వారిని ద్వేషించువాడగుటవలనను సర్వము దేవునికర్పించి దీనులగు వారి దైన్యమందు ప్రియముగలవాడగుట వలనను భక్తియే శ్రేష్ఠము.

"భగవంతునికి ఎవరియందు ద్వేషప్రేమాతిశయము లుండవు. వారి కర్మాదులందు అభిమానముగలవారిని ద్వేషించుట కాదు సర్వము దేవునికర్పించి మాకు దేవుడే దిక్కు అను దీనులయందు ప్రేమ

చూపుట ద్వారాను జీవులను ఉద్ధరించును". కేవల కర్మాభిమానులపై ద్వేషశీలలు, దాసులపై ప్రేమశీలలు చూపునని తెలియునది.

"సాధనాలేవ్వీ లేకుండ. సర్వదా మాయలోబడి
పాపాలనిండి దీనుడా, నాకును కృష్ణుడే గతి".

సూ. తస్యా జ్ఞానమేవ సాధనమిత్యేకే (నార. ౨౮.)

సూ. ఆ భక్తికి జ్ఞానమే సాధనమని కొందరు. జటాయువు. గజేంద్రుడు, ధ్రువుడు శబరి మొదలగువారు జ్ఞానము లేకుండగూడ భగవంతుని పొందిరి.

సూ. అన్యోన్యాశ్రయత్వమిత్యన్యే (నార. ౨౯.)

సూ. భక్తిని జ్ఞానము జ్ఞానమును భక్తి పరస్పరము ఆశ్రయించి యుండునని యితరులు.

సూ. స్వయం ఫలరూపతేతి బ్రహ్మకుమారాః. (నార. ౩౦.)

సూ. భక్తి స్వయముగనె ఫలరూపమైనదని సనత్కుమారాది బ్రహ్మకుమారులనిరి.

సూ. రాజగృహభోజనాదిషు తథైవ దృష్టత్వాత్.
(నార. ౩౧.)

సూ. రాజగృహానికాను, భోజనాదులు ఫలరూపముగనె కనిపించుట వల్ల ఇదియు ఫలరూపమైనదే.

సూ. న తేన రాజపరితోషః క్షుధాశాంతిర్వా (నార. ౩౨.)

సూ. కేవలము రాజులసంగతి తెలిసికొనుటవల్ల రాజుల సంతోషమును, భోజనాదులను వినుటవల్ల ఆకలి శాంతించుటయును కలుగదు గదా.

"సర్వభూతాలందు సముఁడ, నాకు లేరు రిపుల్ ప్రియుల్.
భక్తితోఁ గొల్చువారిలో, నేనుందు వారునాలోనన్".
(నా తెలుఁగుగీత, ౯. ౨౯.)

సూ. తస్మాత్సైవ గ్రాహ్యా ముముక్షుభిః. (నార. ౩౩)

సూ. కనుక అదే ఆ భక్తియె ముముక్షువులచే గ్రహింపఁదగినది.

ఇది మూఁడవ ప్రకరణము.

# భక్తితత్త్వదర్శనము

## నాల్గవ ప్రకరణము

### భక్తిసాధనములు

సూ. తస్యాః సాధనాని గాయంత్యాచార్యాః. (నార. ౩౪)

సూ. ఆ భక్తికి కొన్ని సాధనములను ఆచార్యులు చెప్పి యున్నారు.

సూ. తత్తు విషయత్యాగాత్ సంగత్యాగాచ్చ. (నార. ౩౫.)

సూ. ఆ భక్తిసాధనమైనది విషయ భోగత్యాగమువల్లను ధన పుత్రాదిసంగత్యాగమువల్లను సిద్ధించును.

గీ. విషయముల నను ధ్యానించుచు వెలయు నరుని
చిత్తమది విషయములలోఁ జిక్కుకొనును
నన్ను ధ్యానించుచుండెడి నరుల మనసు
నేఁగ నాయందె లీనమై వెలయుచుండు.
(భాగ. నా యమునాగిరి)

"వీతరాగులైన సనకాదులను ధ్యానించిన మనస్సు వీతరాగమై కాముకులను ధ్యానించినఁ గాముకమైయుండును" అని
(నా యోగసూత్రము. సమాధి. ౩౭.)

"విషయంబుల ధ్యానించు ప్రాణులకంటె ప్రీతియౌ
ప్రీతిచేఁ గోర్కెపుట్టును, గోర్కెచేఁబుట్టుఁ గ్రోధమున్
క్రోధంబుచేత మోహంబౌ, మోహంబుచే స్మృతుల్ చెడున్
స్మృతిపోవన్ మతిపోవున్, మతిపోవన్ క్షయంబెయౌ.
(నా తెనుఁగుగీత. ౨. ౬౨. ౬౩.)

సూ. అవ్యావృత్త భజనాత్. (నార. ౩౬.)

సూ. ఎడతెగకుండఁ జేయు భగవద్భజనవలనను ఆ భక్తిసాధనము సిద్ధించును.

"నిత్యమనన్యచిత్తుండై, నన్నెవ్వఁ డెప్పుడెంచునో
యా నిత్యయుక్తుండౌ యోగి, కేను లభింతు సుల్వుగా
(నా తెనుఁగుగీత. ౮. ౧౪.)

సూ. లోకేఽపి భగవద్గుణ కీర్తనాత్ (నార. ౩౭.)

సూ. లోకమందును భగవంతుని గుణములను విని కీర్తించుట వలనను ఆ భక్తి సిద్ధించును.

సీ. సకలగుణాతీతు సర్వజ్ఞు సర్వేశు
సకలలోకాధారు నాదిదేవుఁ
బరమదయా రసోద్భాసితుఁ ద్రిదశాధి
వందిత పాదాబ్జు వనధిశయను
నాశ్రితమందారు నాద్యంతశూన్యుని
వేదాంతవేద్యుని విశ్వమయుని
గౌస్తుభశ్రీవత్స కమనీయ వక్షుని
శంఖచక్రగదాసి శార్ఙ్గధరుని

గీ. శోభనాకారుఁ బీతాంబరాభిరాము
రత్నరాజిత మకుట విభ్రాజమానుఁ
బుండరీకాక్షు మహనీయ పుణ్యదేహుఁ
దలఁతు నుతియింతు దేవకీతనయు నెపుడు,
(భాగ. ౧౦. ౫౦.)

అత్యాధికముగా కీర్తించుటవలన భక్తి సిద్ధించును పరమేశ్వరుని నెట్లు కీర్తించినను వారే భక్తిముక్తులు గల్గురు

"బిడ్డ పేరుపెట్టి పిలుచుట విశ్రామ
కేళినైన మిగులఁ గేళినైనఁ
ఉద్గగద్గిత భావార్థములనైనఁ
కమలనయనుఁ దలఁపఁ గలుగవాగము. (భాగ. ౬. ౧౨౩.)

'౬' అధయఃపీర్యవంతమగు నౌషధమెట్లు యదృచ్ఛఁగొన్నద
ధ్యానుగ నంటురోగములఁ ఖయ్యనఁ జూపెడు మారెక్కువుడ్యాని
ప్రారుని వంబుజోదరునిఁ నామముఁగల్గుఁదవల్గుఁ ఖల్గునన్
నాదకతప్రభావము ధ్రువంబుగ నామ్నకుఁ గల్గుఁ భావదే.

అజామిళుఁడసలు భక్తుఁడే. తాపునసే కొడుకుకు నారాయణుఁడని భగవంతుని పేరుపెట్టెను. ప్రమాదవశాత్తు దుష్టుఁడయ్యెను. అయినను కొడుకుపేరు ద్వారా నారాయణనామమును స్మరింపమానలేదు. చివరకూడ ఆ నామమే పలికెను. ఆ పరమేశునామము కొడుకునకుంచుట ఔషధమును సరిగా చేయుటవంటిదే. మందు మ్రింగుట అనగా ఆ నామస్మరణమే. మధ్యగా దోషములు చేసినను మొదట మందువేసికొనకపోయినను చివరసారి మందువేసికొనెను. భగవంతుని నామమును స్మరించెను. కమలనయను ధ్యానించెను చివరిసారి స్మరణకు వీలు వచ్చిన ఆఫలితమే కలుగును అసలు చివరిసారి స్మృతిలోనికి వచ్చుటకే మొదటనుండి భగవంతుని స్మరణాభ్యాసము చేయుట. కొందరు మొదటిలో స్మరించుచున్నను తారికమునప్పులో అణగియున్న కోరికలు చివరికివచ్చి భగవంతుని దలంపనీయవు. కొందఱు మనస్సు కేవలము భగవదధీనమైనను పరో ధారపాటువలన దోషసహితమగును.

ఆ పొరపాటును చివర గ్రహించి ప్రాయశ్చిత్తమునచే ఆ దోషమును తొలగిపోవుటచే నిర్మలమైన మనస్సు చివర భగవంతునిస్మరించి ముక్తి పొందును. ఇట్లే లీలాశుకాదులును ముక్తిపొందినారని తెలియు చున్నది. అని గ్రహింపవలెను. ఇతరులకు పైపైకి కనుపించునదే తెలియునుగాని దుష్టుడుగా పైకి గనుపించువానిలో నున్న పశ్చాత్తాపాదులు కనిపింపవు. కాన వానిని దుష్టుడని జనులు అనుకొందురు. భగవంతుడు సర్వజ్ఞుడను లోన నైన చూచువాడునుగాన వానిని అదుష్టుడనుకొనడు వానిలో నున్న భక్త్యాదులలోని నిజస్వరూపము తెలియును గాన వానిని ఉద్ధరింపవలెనని తలచి ఉద్ధరించును. అని అజామిళోపాఖ్యానము లోని రహస్యభావము గ్రహింపదగును.

కనుకనే అజామీళునికి విష్ణుసన్నిధి కలిగినది. (భాగ. ౬. ౧-౨-.)

సూ. ముఖ్యతస్తు మహత్కృపయైవ భగవత్కృపాలేశాద్వా
(నార. ౩౮.)

సూ. ప్రధానముగా మహాపురుషులదయచేతనే భక్తి సిద్ధించును. భగవంతుని కృపాలేశము వలనగాని సిద్ధించును.

నారదాది మహాపురుషుల దయచే ప్రహ్లాద ధ్రువాదులకు భక్తి సిద్ధించినదనియు అంబరీష నారదాదులకు భగవంతుని దయచే భక్తి సిద్ధించినదనియు తెలియవలెను.

సూ. మహత్సంగస్తు దుర్లభోఽగమ్యోఽమోఘశ్చ
(నార. ౩౯.)

సూ. మహాపురుషుల సాంగత్యము దొరకుట కష్టము. సాంగత్యము దొరకినపిదప వారితో కలిసిపోవుట కష్టము. అట్లు కలిసిపోయినచో అది అమోఘమైనది.

సూ. లభ్యతేఽపి తత్కృపయైవ. (నార ౪౦)

సూ. మహాపురుష సాంగత్యముకూడ భగవంతుని దయ చేతనే లభించును.

సూ. తస్మిం స్తజ్జనే భేదాభావాత్ (నార. ౪౧.)

సూ. భగవంతునియందు భగవద్భక్త జనమందు భేదము లేకపో
వుటచేత భక్తులకు అది లభించును.

కం. సాధుల హృదయము నాయది;
సాధుల హృదయంబు నేను జగముల నెల్లన్;
సాధుల నేన యెఱుంగుదు
సాధు లెఱుంగుదురు నాదు చరితము విప్రా!
(భాగ. ౯. ౧౨౯.)

"మన్మాహాత్మ్యం మత్సపర్యాం, మచ్ఛ్రద్ధాం మన్మనోగతం
జానంతి గోపికాః పార్థ నాన్యే జానంతి తత్త్వతః

తే. నాదు మాహాత్మ్యమును మఱి నా సపర్య
నాదు శ్రద్ధను నా మదిన్ గలుగుదాని,
సర్వమును గోపికలె పార్థ తెలియువార.
ఇతరులో తత్త్వముగ దాని నెఱుంగలేరు.

''భక్తితో గొల్చువారిలో, నేనుండు వారు నాయెడన్''
(నా తెనుఁగు గీత. ౯. ౨౯.)

సూ. తదేవ సాధ్యతాం తదేవసాధ్యతాం. (నారద. ౪౨.)

సూ. దానినే సాధింపవలెను. దానినే సాధింపవలెను.

(ఇది నాల్గవ ప్రకరణము)

—:—

### భక్తితత్త్వ దర్శనము

### అయిదవ ప్రకరణము

### *భక్తికి పరమేశ్వరుఁడు ఆశ్రయము*

సూ. తామైశ్వర్యపరాం కాశ్యపః పరత్వాత్. (శా. ౨౯.)

సూ. ఈశ్వరుఁడు అందరికంటె గొప్పవాఁడు కనుక బుద్ధి పరమేశ్వరుని ఆశ్రయించినచో అది ఐశ్వర్య (మోక్ష) దాయిని యగునని కాశ్యపుఁడు చెప్పెను.

ఈ మతములో జీవాత్మయుఁ బరమాత్మయును వేఱు వేఱుగానున్నవని భావము.

సూ. ఆత్మైకపరాం బాదరాయణః (శా. ౩౦.)

సూ. ఆ బుద్ధిని ఆత్మైకపరముగాఁ జేయవలయునని వ్యాస మహర్షి యనెను.

ఈ మతమున జీవాత్మ పరమాత్మలకు భేదము కల్పితముకాని వాస్తవముగాదని భావము.

సూ. ఉభయపరాం శాండిల్యః శబ్దోపపత్తిభ్యాం. (శా. ౩౧.)

సూ. వేదప్రమాణమును బట్టియు, యుక్తినిబట్టియు ఆ బుద్ధి జీవాత్మ పరమాత్మలు రెంటిపరమైనదని శాండిల్యుఁడనియెను.

''సర్వంఖల్విదంబ్రహ్మ, తజ్జలానితి శాంత ఉపాసీత'

గీ. ప్రకటమగు ప్రపంచమంతెల్ల బ్రహ్మమయము
అతల మీ ప్రపంచము బ్రహ్మమందుఁబుట్టి

బ్రహ్మమున బయలంచియు బ్రహ్మవలన బ్రతికి
యొయఁగునని శాంతుఁడై యుపాసింపవలయు
(నా యుపనిషత్తు ఛాం. ౧౪. ౧.)

గీ॥ నా హృదయములోపలను మున్నదియు యాత్మ
ఇదియె బ్రహ్మం. యీ మెయినుండి యేగి బ్రహ్మఁ
గనుదు ననుకానివల్కు నిశ్చయము దృఢంబు
నిటుల శాండిల్యుఁడనియె శాండిల్యుఁడనియె.
(నా యుపనిషత్తు)

అనునది వేద ప్రమాణము. "యతో వా ఇమాని భూతాని జాయంతే" ఎందుండి భూతంబు లివియెల్లఁబుట్టునో పుట్టియు దేనిచేఁ బ్రతికెడు.
(నా యుపనిషత్తు) (తై. భృగు ౧.)

"భూమ్యమై జీవులందుండు, జీవుండు నాదునంశమే.
(నా తెనుఁగుగీత ౧౫ ౭.)

అనువానిలో బ్రహ్మము పరమేశ్వరరూపముగను, జీవరూపముగను వర్తితము కాన రెండునగునని యుక్తి.

మూ. నచక్లిష్టః, పరః స్యాదనంతరం, విశేషాత్ (౨ ౬౬)

సూ. ఈశ్వరుఁడు క్లేశసహితుఁడుగాఁడు. జీవుఁడు చైతన్యాంశముబట్టి యభిన్నుఁడని నిర్ణయించిన యనంతరము గూడ జీవునికి క్లేశాదులుండును. ఈ విశేషమును బట్టి జీవాత్మ పరమాత్మకంటె అభిన్నుఁడు గాఁడు.

మూ. ఐశ్వర్యం తథేతిచేన్న, స్వాభావ్యాత్. (సూ. ౪౪)

సూ. పరమేశ్వరునియందుఁ క్లేశాదులుండవన్నచో ఐశ్వర్యము ఉండదన్నచో అట్లనరాదు. ఆ యైశ్వర్యముండుట పరమేశ్వరునికి స్వభావమగుటవలన అది యుండును.

మూ. అప్రతిషిద్ధం పరైశ్వర్యం తద్భావాచ్చ, నైవమితరేషాం. (సూ. ౪౫)

సూ. ఐశ్వర్యముండుటవలనను శ్రుతులలో ఎక్కడను పరమేశ్వరునికి ఐశ్వర్యము లేదని ప్రతిషేధింపఁబడలేదు. ఇట్లే బ్రహ్మత్వ ముండుటవలన ఇతర జీవులకును క్లేశముండుట స్వాభావికము గాదు ఆగంతుకమే.

మూ. సర్వానృతే కిమితిచేన్న, ఏవం బుద్ధ్యానంత్యాత్. (సూ. ౪౬)

సూ. సర్వము అనృతమైనపుడు (జీవులన్ని ముక్తులగును గాన) ఇంక ఈశ్వరుని యైశ్వర్యమువలనఁ బ్రయోజనమేమి అన్నచో అట్లన రాదు. బుద్ధిజీవులనంతములుగాన వాని రక్షణకై అది ప్రయోజనకరమగును.

మూ. ప్రకృత్యంతరాళా ద్వైకార్యం చిత్సత్త్వే నానువర్తనాత్. (సూ. ౪౭)

ప్రశ్న : ఈశ్వరునియందు కర్తృత్వరూపమైన యైశ్వర్యమున్నదన్నచో అతఁడు వికారియగును అన్నచో—

మూ. ప్రకృతిని మధ్యగాఁ బెట్టుకొనుటవలన. (ప్రకృతికే కాని) ఈశ్వరునికి వికారము లేదు. ఆ యీశ్వరుఁడు చైతన్య సత్తతో

(ప్రకృతియందు) అనుసరించుట వలన అతనికి కర్తృత్వరూపమైన యైశ్వర్యమున్నను వికారము మాత్రము లేదు.

మూ. తత్ప్రతిష్ఠా గృహపీఠవత్ (శా. ౬౪.)

సూ. ఇంటిలోని పీటయందున్న వానిని గృహమునందున్నాఁడని యనినట్లు ప్రకృతియందున్న ప్రపంచము ను ఈశ్వరునియం దున్నట్లు చెప్పవచ్చును.

"తస్మిన్ సర్వం ప్రతిష్ఠితం" ఆ యీశ్వరునియందు సర్వము ఉన్నది. అనునది పైని సూత్రమునందు చెప్పఁబడినట్లు తురుగువని భావము.

మూ. మిథో௭పేక్షయా ఉభయం (శా. ౬౫.)

సూ. సృష్టికార్యములో బ్రహ్మము ప్రకృతి రెండును అపే క్షించుటవలన రెండును సృష్టికిఁ గారణములె.

మూ. చైతన్యబోధో న ప్రకృతేః (శా. ౭౦)

సూ. ప్రేరకమును జ్ఞాతమును మూఁడవ వస్తువు లేదేలేదు.

మూ. యుక్తౌచ సంభవాయాత్ (శా. ౭౧)

సూ. అనాదికాలమునుండి యీ ప్రకృతి పురుషులిద్దఱు పరస్పరము కలిసియున్నారు. (శా. ౬.౨.)

"ప్రకృతియున్ బురుషుండు, ననాదులని యెఱుంగుమీ"

(భా తెనుఁగుగీత. ౧౩. ౧౯.)

మూ. శక్తిత్వాన్నానృతం వేద్యం. (సూ. ౮౨.)

తా. వేద్యమగు ప్రకృతి పరమేశ్వరుని శక్తియగుటవలన మిథ్యకాదు.

మూ. తత్పరిశుద్ధిశ్చ గమ్యా లోకవల్లింగేభ్యః (సూ. ౪౪.)

తా. అయా పులకాంకురాది చిహ్నములచేత లోకమందు ప్రీతిని తెలిసికొనునట్లు పులకాంకురాది చిహ్నములచేత భక్తియొక్క పరిశుద్ధి యూహింపఁదగినది.

సీ. వైకుంఠ చింతా వివర్జిత చేష్టుఁడై
యొక్కఁడు నేడుచు నొక్కచోట
నశ్రాంత హరిభావనారూఢ చిత్తుఁడై
యుద్ధతుఁడై పాడు నొక్కచోట
విష్ణుఁడింతియకాని వేఱొండు లేదని
యొత్తిలి నగుచుండు నొక్కచోట
నలినాక్షుఁగను నిధానముగంటి నేనని
యుబ్బి గంతులువైచు నొక్కచోట.

గీ. పలుకు నొక్కచోట, బరమేశుఁ గేశవుఁ
బ్రణయ హర్ష జనిత బాష్పసలిల
మిళిత పులకుఁడై నిమీలిత నేత్రుఁడై
యొక్కచోట నిలిచి యూరకుండు. భా.

ఇటుఁ బ్రహ్లాదుఁడు మహాభక్తుఁడని తచ్చేష్టలఁబట్టి తెలియుచున్నది.

37



మూ. సమ్మాన, బహుమాన, ప్రీతి, విర, హేతరవిచికిత్సా మహిమఖ్యాతి, తదర్థప్రాణస్థాన, తదీయతాసర్వ, తద్భావాఽప్రతి కూల్యాదీని చ స్మరణేభ్యో బాహుల్యాత్ (శా. ,)

సూ. స్మృతులవలన నెక్కువగా తోఁచుటవలన సమ్మానము బహుమానము, ప్రీతి, విరహము, ఇతరములందు అరుచి, మహిమఖ్యాతి, భగవదర్థ ప్రాణధారణము, స్వవస్తు సర్వార్పణబుద్ధి, సర్వవస్తు భగవ ద్భావనము, భగవంతునియెడల ప్రాతికూల్యము లేకుండుట అనునవి యును భక్తిచిహ్నములె.

సమ్మానము:- కృష్ణునిని అర్జునాదులవలె సమ్మానించుట బహుమా నము:- ఇక్ష్వాకులవలె భగవత్సదృశనామాదులందు గౌరవము, ప్రీతి:- కృష్ణునియందు కృష్ణభక్తులందు విదురాదులవలె ప్రీతి. విరహము:- శ్రీకృష్ణునిపై గోపికలకు వలెఁ గలిగిన విరహము. ఇతరారుచి:- ఉపమన్యువునకువలె శ్వేతద్వీపవాసులకువలె భగవద్భిన్న వస్తువులందు రుచిలేకపోవుట. మహిమఖ్యాతి:- భీష్మవ్యాసాదులకు వలె నిరంతరము భగవంతుని మహిమలను వర్ణించుట. భగవదర్థ ప్రాణధారణ:- హనుమంతునివలె, గోపికలకువలె భగవంతునికొఱకై ప్రాణములను ధరించియుండుట. స్వవస్తు సర్వార్పణబుద్ధి:- బలివలె సర్వస్వార్పణబుద్ధి. సర్వవస్తు భగవద్భావనము:- ప్రహ్లాదునివలె సర్వమందు భగవద్దృష్టి. భగవదప్రాతికూల్యము:- భీష్మయుధిష్ఠి రాదులవలె భగవంతునికి ప్రతికూలమైన పనులు చేయకుండుట.

మూ. ద్వేషాదయస్తు నైవం. (శా. ౪౫.)

సూ. ద్వేషాదులైతే భక్తిచిహ్నములుగావు.

ఇదివరలోఁ జెప్పఁబడిన "బాంధవమునకైన వగకైన పగకైన" అనుదానిని బట్టి యీ సూత్ర విషయము లోకులలోఁ బరస్పరము రాగద్వేషాదుల విషయముగాఁ దెలియవలయును.

సూ. తద్వాక్యశేషాత్ ప్రాదుర్భావేష్వపి సా. (శా. ౪౯.)

సూ. భగవంతుని ప్రాదుర్భావములైన యవతారములందును [illegible] భక్తికూడ గీతలోఁ జెప్పఁబడిన "దేవభక్తులు దేవులఁగాంత్రు నా భక్తులున్ నమున్" (గీత. ౭, ౨౩.) అను వాక్యశేషము వల్ల పరమ భక్తి యౌ.

సూ. జన్మకర్మవిదశ్చాజన్మశబ్దాత్.

(శా. ౫౦.)

సూ. జన్మయుండదని చెప్పుటచే "అజన్మ" శబ్దప్రయోగమువలన జన్మ కర్మలను తెలిసినవానికిని జన్మయుండదు.

"దివ్యమైనట్టి యీ నాదు జన్మకర్మల తత్త్వమున్,
గాంచువాఁడు పునర్జన్మ లేక నన్ చేరునర్జునా"
(నా తెనుఁగు గీత. ౪ ౯.)

సూ. తచ్చ దివ్యం స్వశక్తిమాత్రోద్భవాత్.

(శా. ౫౧.)

సూ. భగవంతుడు స్వశక్తి మాత్రముచేతనె యుద్భవించుట వలన భగవంతుని జన్మ దివ్యమైనది.

భగవంతునికి పుట్టుక లేదుగాన పుట్టుక అనఁగా ఇట ప్రకటనముగుట అని తెలియునది.

మూ. ముఖ్యం తస్య హి కారుణ్యం. (శా. ౪౯)

సూ. భగవంతుఁడు జన్మము గ్రహించుటకు జీవులయందతనికిఁ గల కరుణయే ముఖ్యకారణము.

మూ. ప్రాణిత్వాన్న విభూతిషు. (శా. ౫౦)

సూ. రాజాదులు ప్రాణధారులు గాన పరమేశ్వరుని విభూతులైన రాజాదులందు చూపు భక్తి పరమభక్తి గాదు.

"నరులందు నరేశుఁడన్" (తెనుఁగుగీత ౧౦. ౨౭.) అని యిట్లు చెప్పఁబడిన విభూతులందుఁ జూపు భక్తి పరమభక్తి గాదని భావము.

మూ. ద్యూతరాజసేవయోః ప్రతిషేధాచ్చ (శా. ౫౧.)

సూ. జూదమును రాజసేవయు ధర్మశాస్త్రములలో నిషేధింపఁబడుటచే వానియందుఁ జూపఁబడు భక్తి పరమభక్తి కాదు.

మూ. వాసుదేవేఽపీతి చేన్నాకారమాత్రత్వాత్. (శా. ౫౨)

సూ. గీతలో విభూతులందుఁ జెప్పఁబడిన రాజాదులందుఁ జూపఁబడిన భక్తి పరమభక్తి కానపుడు యాదవులందుఁ గృష్ణుండన్ (గీ. ౧౦. ౩౭.) అనుచోటఁ జెప్పఁబడిన కృష్ణునందలి భక్తి పరమభక్తి కానేరదన్నచో ఆ కృష్ణుఁడు కేవలము పై యాకారమునఁ బట్టి ప్రాణియైనను అసలు దేవుఁడు గాన పైని చెప్పినట్లు అనరాదు.

"యదోర్వంశం నరః శ్రుత్వా సర్వపాపైః ప్రముచ్యతే
యత్రావతీర్ణం విష్ణ్వాఖ్యం పరబ్రహ్మ నరాకృతి"
(విష్ణుపురాణ. ౪. ౧౧. ౪.)

"నరుఁడు యాదవులవంశము విన్నచో సర్వ పాపములనుండి ముక్తి పొందును. ఆ యాదవవంశము నుండి విష్ణువనెడి పరబ్రహ్మము నరా

కారముతో నవతరించినది." 'కృష్ణస్తు భగవాన్ స్వయం'.

(భాగ ౧. ౩. ౨౮.)

"నరసింహాదినఁ బాయు కాలువల దొరాఁటన్ విష్ణునందైన శ్రీ
కరనానా ప్రకటావతారము లసంఖ్యాతంబు, ఋషులున్
మనులున్ బ్రాహ్మణ సంయమీంద్రులు మహర్షుల్ విష్ణువంశంబులౌ
హరికృష్ణుండు, బలాముఖున్ గూడ తేడా విష్ణువే నేర్పడన్.

(భాగ. ౧ ౨౮)

మూ. ప్రత్యభిజ్ఞానాచ్చ. (శా. ౫౩,)

సూ. ఈ వాసుదేవుఁడు ఆ ప్రళయ కాలములో మున్ను నేను జూచిన పరమేశ్వరుఁడే అని మార్కండేయుఁడు గుర్తించి చెప్పుట వలన కృష్ణుఁడు భగవంతుఁడే.

"యః స దేవో మయా దృష్టః పురా పద్మాయతేక్షణః,
స ఏష పురుషవ్యాఘ్రః సంబంధీ తే జనార్దనః

(మహాభార వన ౧౮౯. ౫౨)

"పూర్వము నాకు పుండరీకాక్షుఁడైన యేదేవుఁడు చూడఁబడెనో ఆ పురుషవ్యాఘ్రుఁడె నీ బంధువైన యీ జనార్దనుఁడు" అని మార్కండేయుఁడు ధర్మరాజుతోఁ జెప్పిన వాక్యము ఇందు ప్రమాణము అని భావము.

మూ. ఏవం ప్రసిద్ధేషు చ. (శా. ౫౪.)

సూ. ఇట్లు ప్రసిద్ధులైన వామన రామాద్యవతారములందుఁ గల భక్తి పరమ భక్తి యని భావము.

(ఇది యయిదవ ప్రకరణము)

## భక్తితత్త్వదర్శనము

## ఆరవ ప్రకరణము

### కృష్ణుడు భగవంతుడు

మూ. భక్త్యా భజనోపసంహారాద్గౌణ్యా పరాయై తద్ధేతుత్వాత్
(శా. ౫౬.)

సూ. "భక్తితో( గొల్చువారిలో నేనుందు" ఇత్యాది గీతా వాక్యములలోని భక్తిపదముచే భజనమె గ్రహింపబడుటవలన, సగుణ భక్తి పరము భక్తికి హేతువుగాన అది యపరభక్తిలోనిదే యగును.

మూ. రాగార్థప్రకీర్తి సాహచర్యాచ్చేతరేషాం. (శా. ౫౭.)

సూ. అనురాగమునకు, గుణమాహాత్మ్య కీర్తనము హేతువులైనట్లు ఆ కీర్తనతో సాహచర్యమునుబట్టి నామశ్రవణ పూజా వందనాదులును పరమ భక్తికి( గారణములె.

మూ. అంతరాళే తు శేషాః స్యురుపాస్యాదౌ చ కాండత్వాత్.
(శా. ౫౮.)

సూ. ఉపాసనాదులందును బ్రహ్మకాండము భక్తికాండ రూపమె గనుక గీతలో ముఖ్యముగా( జెప్పబడిన కీర్తన, భజన యత్న వ్రత, నమస్కార, జ్ఞానయజ్ఞ, ధ్యాన, యోగదాన సర్వార్పణ బుద్ధ్యాదులును పరమభక్తికి అంగములె.

(చూ. గీత. ౯ - ౧౪, ౧౫, ౨౨, ౨౬, ౨౭, ౨౮, ౨౯ పద్యములు.)

మూ. తాభ్యః పావిత్ర్య ముపక్రమాత్. (శాం. ౫౯)

సూ. గీతలో అది పవిత్రము, అని యుపక్రమించుటవల్ల ఆ సగుణభక్తులవల్ల పాపక్షయపూర్వకమైన చిత్తపవిత్రత కలుగును.

మూ. తా సు ప్రధానయోగాత్ ఫలాధిక్యమేకే (శాం. ౬౦.)

సూ. ఇదివరకు చెప్పబడిన కీర్తనాదులందు ప్రధానమైన సంబంధముండుట వలన పరమభక్తిగా మనుష్యుడు చేయు కీర్తనాదుల వలన యెక్కువ ఫలముండునని కొందరు అనిరి

మూ. నామేతి జైమినిః సంభవాత్ (శాం. ౬౧.)

సూ. భక్తిః నామకీర్తనముతో అన్వయము సంభవించుట వలన (భక్తిపూర్వక కీర్తనమువల్ల) పరమభక్తి గలుగునని జైమిని యనెను.

మూ. అత్రాంగ ప్రయోగాణాం యథాకాల సంభవో గృహాది వత్ (శాం. ౬౨)

సూ. గృహాదినిర్మాణములో వీలునుబట్టి సంభవించిన తత్తదుప కరణములను ప్రయోగించునట్లు కీర్తన శ్రవణాదులైన భక్త్యంగము లను వీలునుబట్టి యథాసంభవముగ ప్రయోగించవచ్చును.

మూ. ఈశ్వరతుష్టే రేకోఽపి బలీ (శాం. ౬౩.)

సూ. కీర్తనాదులను విశేషముగా చేసినను ఆ కీర్తనాదు లలో ఒక్కటొక్కటైనను ఈశ్వరసంతుష్టికి సమర్థమైనదగును.

మూ. అలంధోఽర్పణ స్వముఖం    (శాం, ౬౪.)

సూ. భగవదర్పణకు ముఖము కర్మ బంధము లేకపోవుటయే. భగవదర్పణ బుద్ధితోఁ జేయఁబడినకర్మ, దాని శుభాశుభఫలములను ఇవ్వదు, కాన అది బంధకారణము కాక పరమభక్తి ప్రాప్తికి కారణ మగునని భావము.

మూ. ధ్యాన నియమస్తు దృష్ట సౌకర్యాత్    (శాం. ౬౩)

సూ. చిత్తము ధ్యేయరూపమును పొందుటయను దృష్ట ఫలమందు సౌకర్యముండుటవలనఁబట్టి ధ్యాననియమములైతే చెప్పఁబడెను.

మూ. తద్యజిః పూజాయాం, మితరేషాం నైవం (శాం ౬౬.)

సూ. "యాంతి మద్యాజినోఽపి మాం" నన్ను యజించు వారును నన్ను పొందుదురు (గీత. ౯. ౨౫) అనుచోటనున్న యజి క్రియకు పూజించుటయనియే యర్థము. ఇతరముగుచోట్ల నున్న యజిక్రియకు పూజ యర్థము కాదు.

అనఁగా నన్నుఁబూజించవలె ననఁగా పూజాదులద్వారా భక్తులు నన్నుఁ బొందుదురని శ్రీకృష్ణుఁడు చెప్పెనని భావము.

మూ. పాదోదకంతు పాద్య మవ్యాప్తేః    (శాం ౬౭)

సూ. పాదోదకమునకైతే భగవంతుని పాదములు కడుగు నుద్దేశముతో నర్పింపఁబడిన పాద్యజలము అనియే యర్థము. అట్లు గానిచో సాక్షాత్తుగా భగవంతుని పాదోదకము ముఖ్యముగాన అమాటకు అవ్యాప్తిదోషము పట్టును.

"పాదోదకం భగవతః ప్రపునాతి సద్యః" భగవంతుని పాదోదకము వెంటనే పవిత్రము చేయును (స్కా. పు. ౩౯. ౪౮.) ఇత్యాది వాక్యములందు పాదోదకము అనుదానికి పై సూత్రములోని యర్థము చెప్పవలయునని భావము.

సూ. స్వయమర్పితం గ్రాహ్యమవిశేషాత్ (శాం. ౬౮)

సూ. స్వయముగా భగవంతునికి నైవేద్యముగా సమర్పింపఁబడిన దానిని-తానును విష్ణుభక్తుఁడగుటలో విశేషము లేకపోవుట వలన స్వయముగా గ్రహింపనగును.

భగవంతుని కర్పింపఁబడిన వస్తువును విష్ణుభక్తునికి ఇవ్వవలయునని నియమము. తానును విష్ణుభక్తుఁడే కనుక స్వీకరింపవచ్చునని భావము.

సూ. నిమిత్తగుణావ్యపేక్షణాదపరాధేషు వ్యవస్థా. (శాం. ౬౯.)

సూ. భగవంతుని పూజలోఁ గలుగు నపరాధములో అనిచ్ఛాపూర్వకముగాఁ జేయఁబడిన యపరాధముకంటె ఏదో నిమిత్తముచేఁ జేయఁబడినది పెద్దదని ఇట్లు వ్యవస్థ చేయవలయును.

సూ. పత్రాదేర్దానమన్యథాహి వైశిష్ట్యం. (శాం. ౭౦)

సూ. పత్ర పుష్ప ఫలాది దానము భగవానునుద్దేశించి చేసినచో అది పరమభక్తికి అంగము అగును. అట్లుగానిచో అదానము కేవలము భక్తివిశిష్టమే యగునుగాని పరమభక్తి విశిష్టము కానేరదు.

సూ. సుకృతజత్వాత్ పరహేతుభావాచ్చ క్రియాసు శ్రేయస్యః. (శాం. ౭౧.)

సూ. పూర్వము చెప్పఁబడిన సగుణభక్తులు పూర్వసుకృతముచే అన్యములగుటవలన పరమభక్తికి హేతువులగుచున్నవి గాన అవి క్రియలందు శ్రేయస్కరములగును

మూ. గౌణం త్రైవిధ్యమితరేణ స్తుత్యర్థత్వాత్ సాహచర్యం (శా. ౭౨.)

సూ. ఆర్తభక్తి, జిజ్ఞాసాభక్తి, అర్థార్థభక్తియను మూఁడు విధములగు ఆ భక్తి పరమభక్తియైన జ్ఞానభక్తితోపాటు స్తుతికొఱకుఁ గాన వానితోపాటు చెప్పఁబడెను.

మూ. బహిరంతస్థముభయమవేష్టిసవవత్. (శా. ౭౩.)

సూ. అవేష్టియాగము ప్రధానముగాను రాజసూయ వాజపేయాది యాగములకు అంగముగాను ఉభయరీతిగాను నున్నట్లు స్మరణ కీర్తనాదులు పైనినుండి స్వతంత్రములుగాను పరమభక్తికి సాధనములుగా లోపలనుండి పరతంత్రములుగాను ఉండును.

"యజ్ఞాదులలో పొరపాటువలన లోపము సంభవించినచో విష్ణుస్మరణచే ఆ లోపము నశించు" ఇత్యాది వాక్యములచే స్మరణ కీర్తనాదులు ప్రధానములని సూచితమగుచున్నది.

మూ. స్మృతికీర్త్యోః కథాదేశ్చార్తౌ ప్రాయశ్చిత్త భావాత్. (శా. ౭౪.)

సూ. స్మరణ, కీర్తన కథాశ్రవణ నమస్కారాదులు ఆర్త భక్తిలో ప్రాయశ్చిత్త రూపములో నున్నవిగాన అవి పరతంత్రములు నగును.

"ప్రాయశ్చిత్తాన్యశేషాణి తపఃకర్మాత్మకాని వై, యాని తేషా మశేషాణాం కృష్ణానుస్మరణం పరం" తపః కర్మరూపమైన ప్రాయశ్చి త్తము లన్నిటిలోను కృష్ణానుస్మరణమె ముఖ్యము.

(విష్ణుపు. ౨. ౬. ౩౯)

మూ. భూయసా మననుష్ఠితిరితి చే దాప్రయాణ ముపసంహారా న్మహత్స్వపి.

(శా. ౭౯)

సూ. మహాపాతకములు పోవుటకై మహాప్రాయశ్చిత్త కర్మలు అనుష్ఠింపఁబడుటలేదు కాన మహాపాతకములు పోవు అన్నచో మరణించువఱకు స్మరణ కీర్తనములు చేసినచో మహాపాతకములును పోవునని పురాణములందు ఉపసంహారము చేయుటవలన మహాపాతకములందు స్మరణకీర్తనాదులు తన్నాశకములయి సమర్థము లగును.

"తస్మాదహర్నిశం విష్ణుం సంస్మరన్ పురుషో మునే,
నయాతి నరకం శుద్ధః సంక్షీణాఖిలపాతకః

(విష్ణుపు. ౨. ౬. ౪౫)

"కనుక ఓ మునీ! పురుషుఁడు రాత్రియుఁ బవల్లు విష్ణువును స్మరించుచు శుద్ధుఁడై క్షీణించిన యఖిల పాతకములుగలవాఁడై నరకమును పొందఁడు అని చెప్పఁబడెను.

మూ. లఘ్వపి భక్తాధికారే మహత్క్షేపక మపర సర్వహానాత్.

(శా. ౮౦)

సూ. లఘువైన స్మరణ కీర్తనాదికము మహాపాపనాశక మగును. కనుకనే నన్ను శరణుపొందు. మిగిలిన సర్వకర్మలను విడువుమని చెప్పఁబడెను.

"ధర్మంబులెల్ల వర్జించి, నన్నొకండె శరణొందుమీ
సర్వపాపాలనుండి నిన్, విడిపింతు వగవ్ విడు.
(నా తెనుఁగు గీత. ౧౮-౬౬.)

మూ. తత్స్థానత్వాదనన్యధర్మః ఖలేవాలీవత్ (శా. ౭౭)

సూ. కళ్ళములో మేఢము యజ్ఞయూపస్తంభముగా వ్యవహరించుటకు అందు పశువైతే బంధింపఁబడుచున్నది కాన యూపస్తంభమునకై యవసరమని భావింపఁబడు వితరకర్మానుష్ఠానము అవశ్యకముగాఁ దలపఁబడునట్లు అటనుగూడ స్మరణకీర్తనాదులు పాప ప్రాయశ్చిత్తములగు కృచ్ఛ్రచాంద్రాయణాది వ్రతములకు బదులుగా ప్రతిష్ఠింపఁబడుచున్నవి కాన ఆ ప్రాయశ్చిత్తాంగములైన ముండనాది ప్రాయశ్చిత్త కర్మల పాలనము కీర్తనాది పరాయణుఁడైన భక్తునికి అవశ్యకముగా దలఁపఁబడదు.

మూ. ఆనింద్యయోన్యధిక్రియతే పారంపర్యాత్ సామాన్యవత్. (శా. ౭౮.)

సూ. చండాలాది నింద్యజాతి మనుష్యులవరకు అందఱు సమానముగా భక్తికధికారులు. అట్లే అహింస సత్యము అస్తేయము మొదలగు సామాన్య ధర్మముల జ్ఞానములోను ఆచరణలోను అందఱకు సమానాధికారము కలదని ఆచార్య శాస్త్రాది పరంపరచే సిద్ధమగుచున్నది.

మూ. అతో హ్యవిపక్వభావానామపి తల్లోకే. (శా. ౭౯.)

సూ. కనుకనె శ్వేతద్వీపాది లోకమందు పరిపక్వము గాని భావముగలవారికిఁ గూడ భక్త్యధికారము గలదు.

"క్షీరోదధేరుత్తరతః శ్వేతద్వీపో మహాప్రభః।
తత్ర నారాయణపరా మానవాశ్చంద్ర వర్చసః"
ఏకాంతభావోపగతాస్తే భక్తాః పురుషోత్తమే.

క్షీరసముద్రమునకు ఉత్తరముగా గొప్ప కాంతిగల శ్వేతద్వీపము గలదు. అందు మానవులు నారాయణభక్తివరులు వారు చంద్రవర్చస్సు గలవారు. ఏకాంతభావమును పొందినవారు. వారు పురుషోత్తముని యందు భక్తులు అని. (మహాభార. శాంతి. మోక్ష. ౩౩౮. అధ్యా.)

మూ. క్రమైకగత్యుపపత్తేస్తు (శా. ౮౦.)

సూ. పరిపక్వముగాని భక్తిగలవారు ఆ యాలోకములు పొందుచు క్రమముగాను, పరిపక్వమైన భక్తిగలవారు ఒక్కసారిగను భగవంతునిఁ బొందుదురని చెప్పుట యుపపన్నమగుటచేతనే పై చెప్పిన పద్ధతి యంగీకరింపబడెను.

మూ. ఉత్క్రాంతి స్మృతివాక్యశేషాచ్చ. (శా. ౮౧.)

సూ. శరీరమునుండి పోవుదారులను గూర్చి చెప్పిన స్మృతి వాక్యశేషమునుబట్టియును పరిపక్వముగాని భక్తిగలవారికి క్రమముక్తి యును పరిపక్వభక్తిగలవారికి ఒక్కమాటుగా ముక్తియును సిద్ధమగుచున్నది.

"అగ్ని జ్యోతి పవల్ శుక్ల. ముత్తరాయణ మార్గమున్
ఏనియందుఁజనిపోవు. బ్రహ్మజ్ఞుల్ గాంత్రు బ్రహ్మమున్.
(నా తెలుగు గీత. ౮. ౨౪.)

చనిపోయినపిదప అగ్నిదేవతను దానినుండి యహర్దేవతను శుక్లపక్ష దేవతను ఉత్తరాయణ దేవతను సంవత్సరదేవతను, దేవలోక దేవతను,

వాయులోక దేవతను సూర్యుని చంద్రుని మెఱపును వరుణలోకమును ఇంద్రలోకమును, ప్రజాపతి లోకమును క్రమముగఁ జేర్చి యొక యమానవ పురుషుఁడు జీవులను బొందించును వీరు తిరిగిపుట్టరు" అని శ్రుతి.

మూ. మహాపాతకినాం త్వార్తౌ. (శా. ౮౨.)

సూ. మహాపాతకులకైనను ఆర్తభక్తియందు అధికారము గలదు, ఆ మహాపాతకులు ఆర్తభక్తి (ఆర్తులు, బాధపడువారు భజించుభక్తి) ద్వారా పాపముక్తులై పిదప పరమ భక్తికి అధికారులగుదురని భావము.

మూ. సైకాంతభావో గీతార్థ ప్రత్యభిజ్ఞానాత్. (శా. ౮౩.)

సూ. గీతలోఁ జెప్పఁబడిన యర్థమును స్మరించుట వలన ధనము, పదములు, పశుపుత్రాదులు సంపదలు మొదలగువానియందు గాక భగవంతునియందు మాత్రమె గల యనురాగ భావమె పరమభక్తి.

"ఎవఁడన్నిట నన్గాంచు, నాలోనన్నియుఁ గాంచునో
వానికినేఁ గనిపింతును, నాకున్ వాఁడు గనంబడున్.
(తెలుఁగు గీత. ౬. ౩౦.)

"అనన్యచిత్తులై నన్ను, జెంది కొల్చుచు నిత్యమున్
స్థిరులై యుండువారల, యోగక్షేమము బ్రోచెదన్.
(తె. గీ ౯. ౨౨.)

"నన్నె భావింపు, నన్గొల్వు, నన్ వేల్పు నన్నె మ్రొక్కుమీ
యిట్లాత్మ నన్గొల్వ, నన్నె పొందెద వర్జునా"
(తె. గీత. ౯. ౩౪.)

"నా కర్మల్ చేసి నన్ నమ్మి, నా భక్తిన్ గోర్కె లేకయే
సర్వప్రాణుల ప్రేమించు, వాఁడు నన్నొందు నర్జునా.
(తె. గీత. ౧౧. ౫౫)

"సర్వకర్మలు నాయందె, యర్పించి నన్నె గోరుచున్
అనన్య శ్రద్ధ నెవ్వారు, ధ్యానించుచును గొల్తురో
వారిని మృత్యుసంసార, వార్ధిం దరింపఁజేయుదున్
నాపైఁ జిత్తముంచువారి, నాలసింపను ఫల్గునా,
(తె. గీ. ౧౨ ౬, ౭)

ఇత్యాదులు గీతా వాక్యములు.

సూ. పరాం కృత్వైవ సర్వేషాం తథాహ్యాహ. (శా. ౮౪)

సూ. పరమభక్తిని గుఱించే కీర్తనాది సర్వసాధనములకు ముక్తిలో వినియోగము కలుగును అట్లుగూడఁ జెప్పఁబడె.

"ఈ పరమ రహస్యంబు, నా భక్తులకుఁ జెప్పువాఁ
డెంతయో భక్తి నాయందు, నిల్పి తప్పక నన్గనున్.
(గీత. ౧౮, ౬౮.)

ఋషయో మనవో దేవా మనుపుత్రా మహౌజసః
కళాస్సర్వే హరేరేవ సప్రజాపతయస్తథా
ఏతే చాంశకళాః పుంసః
కృష్ణస్తు భగవాన్ స్వయం (భాగ. ప్ర. ౩. ౨౭, ౨౮.)

ఋషులు మనుబ్రహ్మలు దేవతలు మను కుమారులు ప్రజాపతులు వీరందఱు ను విష్ణువుయొక్క అంశలు. కృష్ణుఁడు మాత్రము స్వయముగా భగవంతుఁడు. పరమేశ్వరునికి కొందఱు అంశలు, కొందఱు

కళావిభూతులు. మహాస్వర్ణావతారమునకు సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాదులున్నను ఉపయోగము ననుసరించియే జ్ఞానక్రియాది శక్తులు ఆవిష్కరింపఁబడెను. కుమారస్వామి నారదాదులందు ఉపయోగమును బట్టి అంశకలావేశములగును. కుమారాదులందు జ్ఞానావేశము, భూమాద్యులందు శక్త్యావేశము, కృష్ణుఁడైతే సర్వశక్తులను ఆవిష్కరించినవాఁడు గాన సాక్షాత్తు నారాయణుఁడే. (భాగవత భావార్థ దీపిక).

"అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః
పరం భావ మజానంతో మమావ్యయ మనుత్తమం".
(భగవద్గీత ౭. ౨౪.)

"నాశంబులేక శ్రేష్ఠమౌ నా పరతత్త్వ మెంచక,
మూఢుల్ రూపంబులేని నన్నెంతురు రూపధారిగన్".
(తెలుఁగుగీత)

"అవజానంతి మాం మూఢాః మానుషీం తనుమాశ్రితం
పరం భావ మజానంతో మమ భూత మహేశ్వరం".
(భగవద్గీత ౯. ౧౧)

"భూతేశ మూర్తినౌ నాదు పరతత్త్వమెంచక
మర్త్యదేహమూనితి నంచవమానింత్రు నన్ అబుధుల్".

ఈ వాక్యములచే కృష్ణుఁడు అనఁగా కృష్ణునిలో నుండి కృష్ణునికంటె వేఱుకాక - కృష్ణుఁడు అను పైరూపమునుదాల్చిన ఆత్మ తత్త్వమె పరమేశ్వరుఁడని భావము.

(ఇది ఆరవ ప్రకరణము)

— ! —

## భక్తితత్త్వ దర్శనము

## ఏడవ ప్రకరణము

### దుస్సంగత్యాగాది సాధనములు

మూ. దుస్సంగః సర్వథా త్యాజ్యః (నార. ౪౩)

సూ. దుష్టులతో సంబంధము అన్నివిధముల విడువఁదగినది.

మూ. కామక్రోధ, మోహ, స్మృతిభ్రంశ, బుద్ధినాశ, సర్వనాశకారణత్వాత్. (నార. ౪౪.)

సూ. దుష్టుల సాంగత్యము వలనఁ గామము, క్రోధము, మోహము, స్మృతిభ్రంశము, బుద్ధినాశము సర్వనాశము క్రమముగాఁ గలుగును గాన అది యన్నివిధములఁ ద్యజింపఁదగినదే.

మూ. తరంగాయితా అపి ఇమే సంగాత్ సముద్రాయంతి. (నార. ౪౫)

సూ. క్రోమ క్రోధాదులు మొదటఁ జిన్న కెరటములుగా నున్నను దుస్సాంగత్యమువలన సముద్రమంత పెద్దవి యగును.

మూ. కస్తరతి కస్తరతి మాయాం, యస్సంగాంస్త్యజతి, యో మహానుభావంసేవతే నిర్మమో భవతి. (నార. ౪౬.)

సూ. ఎవఁడు మాయను తరించును. ఎవఁడు మాయను తరించును ? ఎవఁడు అన్నివిధములగు సంగములను విడుచునో, ఎవఁడు మహాత్ములను సేవించునో ఎవఁడు మమకారమును విడుచునో వాఁడే మాయను దరింపఁగలఁడు తరింపఁగలఁడు.

సూ. యో వివిక్తస్థానం సేవతే, యో లోకబంధ మున్మూలయతి, నిస్త్రైగుణ్యో భవతి, యోగక్షేమం త్యజతి. (సూ. ౪౭.)

సూ. ఎవఁడు ఏకాంత స్థానమును సేవించునో ఎవఁడు లౌకిక బంధములను త్రెంచివైచునో, ఎవఁడు త్రిగుణముల నతిక్రమించునో, ఎవఁడు శరీర యోగక్షేమములను విసర్జించునో వాఁడె మాయను తరించును

"భోజనాచ్ఛాదనే చింతాం వృథా కుర్వంతి వైష్ణవాః
యో వా విశ్వంభరో దేవః స కిం దాసానుపేక్షతే"

"తిండి బట్టలనుగురించి వ్యర్థముగా విష్ణుభక్తులు చింతించుచున్నారు. సర్వ ప్రపంచమును భరించెడి యీ దేవుఁడు తన దాసులను ఉపేక్షించునా ఏమి?" అని సూక్తి. ఇందునుగూర్చి యొక కథకలదు.— ఒకసారి నారదమహాముని యొక యడవిగుండా పోవుచుండెను. అపుడొక బోయవాఁడు పక్షులను వేటాడుచు దొరకిన పక్షి రెక్కలను విఱిచి బుట్టలో వేసికొనుచుండెను. అపుడది చూచి నారదుఁడు వానితో "ఓయీ ఆ పక్షుల రెక్కలను విఱుచుటకు బదులు ఒక్కసారిగా ఆ పక్షుల మెడలను విఱిచివేయుము" అనెను. అది విని ఏమి అట్లను చున్నారు అని బోయవాఁడు అడిగెను. అపుడు నారదుఁడనెను. ఓ నాయనా! ముందటి జన్మలో నీవు పక్షివై పుట్టుదువు. ఆ పక్షి బోయవాఁడై పుట్టును అపుడది నీ రెక్కలను విఱిచివేయును అపుడు నీవు చాల బాధపొందెదవు. మెడయొకమారు విఱిచినచో ఆ పక్షి నీ మెడ ఒక్కసారిగా విఱిచివేయును. నీ కప్పుడంతగా బాధ యుండదు. నాకు నీ ముందటిజన్మసంగతి తెలిసి జాలివేయుచున్న దనెను. అపుడు ఆ బోయవానికి పశ్చాత్తాపము కలిగి అయితే నేనే

వృత్తిని మానినచో నా తిండి యెట్లు అనెను. అపుడు నారదుడు 'నేను చెప్పినట్లు చేసినచో భగవంతుడు నీ కెప్పటికప్పుడు ఆహారము పంపును' అనెను. అయితే అట్లు చేసెదనని ఆ బోయవాడు విల్లు బాణములను పారవైచి నారదునితో ఏమి చేయమందురో చెప్పుడు అట్లే చేసెదను అనెను. అపుడా నారదుడు 'ఈ యూరిలో చెఱువు దగ్గఱ రావిచెట్టు ఉన్నది. ప్రతిరోజు స్నానముచేసి అక్కడ భగవంతుని నమ్మి "హరేరామ హరేరామ" అని స్మరించుచుండుము నీకు వేళకు తిండి భగవంతుడు పంపుచుండును' అనెను. అంతట వాడు వెంటనే నారదునికి నమస్కరించి వెడలిపోయి స్నానముచేసి చెట్టుక్రింద కూర్చుండి మౌనముతో భగవంతుని స్మరణచేయుచుండెను. ఆ సమయమున నీళ్ళకై వచ్చు స్త్రీలు వీనిని జూచి భగవంతుడు కలిగించిన ప్రేరణచేత ఆ బోయవానిని నిజమైన భక్తునిగా దలంచి వానిదగ్గఱ అరటిపండ్లు కొబ్బరికాయ పెట్టి వెళ్ళిపోవుచుండిరి. అతడు కొంత సేపటికి కన్నులు తెఱచి చూచునప్పటికి పండ్లు చూచి ఆకలిదీఱునంత తిని మిగిలినవి ఎవరికో యొక్కరికి ఇచ్చెను. ఇట్లే ప్రతిరోజు ఎవరో యొకరు పండ్లు పెట్టుట అతడు తిని యితరులకు పెట్టుట జరుగుచుండెను. ఇట్లు కొన్ని నెలలు జరిగెను. ఒకనాడు నారదుడు వీనిని జూచుటకై వచ్చెను. అపుడు అతడు నారదుని దూరముగానే చూచి దారిలో చీమలను త్రొక్కకుండ దాటుచు వచ్చి నమస్కరించెను. 'ఏమి నాయనా! నీకు ఆహారము వచ్చుచున్నదా' అని నారదుడడిగెను. అందుకాతడు 'అయ్యా! ఆహారము ఎక్కువగు చున్నది కొంచెము తక్కువ పంపునట్లు చేయుడు' అనెను. సరే అట్లే యని ఆ బోయవాని నమ్రతకు భక్తికి మెచ్చి నారదుడు వెళ్ళిపోయెను. దీనిని బట్టి భగవంతుని నమ్మినవారికి ఏ లోటును గలుగదని తెలియుచున్నది.

మూ. యః కర్మఫలం త్యజతి, కర్మాణి సంన్యస్యతి తతో నిర్ద్వంద్వో భవతి. (నార. ౪౮.)

సూ. ఎవడు కర్మముల నాచరించుచు నా కర్మఫలమును విడచునో, ఎవడు ఫలము వీడి యందువలన సుఖదుఃఖాది ద్వంద్వములను విడచునో వాడె మాయను దాటును.

మూ. వేదానపి సంన్యస్యతి కేవలమవిచ్ఛిన్నానురాగం లభతే. (నార. ౪౯.)

సూ. ఎవడు వేదములను గూడ (వేదోక్త కర్మలను గూడ) సంన్యసించి కేవలము ఎడతెగని భగవదనురాగమును పొందునో వాడు మాయను తరించును.

మూ. స తరతి స తరతి స లోకాంస్తారయతి. (నార. ౫౦.)

సూ. వాడు తరించును వాడు తరించును, వాడు లోకులను గూడ తరింపజేయును.

(ఇది ఏడవ ప్రకరణము)

...*...

# ఎనిమిదవ ప్రకరణము

## ప్రేమ స్వరూపము

మూ. అనిర్వచనీయం ప్రేమస్వరూపం. (నార. ౫౧.)

సూ. ఆ ప్రేమరూపమైన భక్తిస్వరూపము ఇట్టిదని చెప్పశక్యముగానిది.

మూ. మూకాస్వాదనవత్. (నార. ౫౨.)

సూ. అది మూగవాని రసాస్వాదనము వంటిది.

మూగవాఁడు తాను తిన్న మధురపదార్థము యొక్క రుచి యిట్టిదని చెప్పలేక కేవలము తనచేష్టల ద్వారానే ఆనందమును వ్యక్తపఱచును అట్లే భక్తుఁడు భక్తిపారవశ్యమున ఒడలు మఱచి మాటాడలేక కేవలచేష్టలతోనే ఆ బ్రహ్మానందమును వ్యక్తపఱచును.

ప్రహ్లాదుఁడిట్లే "ప్రణయహర్షజనిత బాష్పసలిల మిళితపులకుఁడై నిమీలిత నేత్రుఁడై యొక్కచోట నిలిచి యూరకుండును.

మూ. ప్రకాశతే క్వాపి పాత్రే. (నార. ౫౩.)

సూ. ఇటువంటి ప్రేమ యొకానొక యర్హునియందే ప్రకాశించును.

మూ. గుణరహితం కామనారహితం ప్రతిక్షణ వర్ధమాన మవిచ్ఛిన్నం సూక్ష్మతర మనుభవరూపం. (నార. ౫౪.)

సూ. ఇట్టి ప్రేమ నిర్గుణమైనది నిష్కామమైనది. ప్రతిక్షణము వర్ధిల్లుచుండును. ఎడతెగనిది. సూక్ష్మముకంటెను సూక్ష్మమైనది అనుభవైకవేద్యమయినది.

సూ. తత్ప్రాప్య తదేవావలోకయతి, తదేవ శృణోతి, తదేవ భాషయతి, తదేవచింతయతి. (నార. ౫౫.)

సూ. అట్టి ప్రేమను పొంది భక్తుఁడు దానినే చూచును దానినే వినును దానినిగూర్చి మాట్లాడును, దానినే భావించును.

"యత్ర నాన్యత్పశ్యతి. నాన్యచ్ఛృణోతి నాన్యద్విజా
నాతి స భూమా. అథ యత్రాన్యత్పశ్యతి అన్య
చ్ఛృణోతి; అన్యద్విజానాతి త దల్పం, యో వై భూమా
తదమృతమథ యదల్పం తన్మర్త్యం. (ఛాందో. ౭.౨౪.౧.)

"ఏది పొందియన్యమును దర్శింపఁడు వినఁడన్య.
మన్యము తెల్పలేఁ డదియె భూమ
మేదిపొంది యన్యమును దర్శించు వినును
నన్య. మన్యమును దెలియు నల్పమదియె
ఏది చూచునదె యమృతం బేదియల్ప
మదియె మర్త్యము. (నా ఉపనిషత్సుధ)

సూ. గౌణీత్రిధా గుణభేదా దార్తాది భేదాద్వా.
(నార. ౫౬.)

సూ. గౌణభక్తి సాత్త్వికి, రాజసి, తామసి అని గుణభేదము ననుబట్టి గాని, ఆర్తభక్తి జిజ్ఞాసుభక్తి అర్థార్థిభక్తి అను భేదములను బట్టిగాని త్రివిధము.

సూ. ఉత్తరస్మా దుత్తరస్మాత్ పూర్వ పూర్వా
శ్రేయాయ భవతి. (నార. ౫౭.)

సూ. తరువాతి తరువాతి దానికంటె మొదటి మొదటి భక్తి శ్రేయస్కర మగును.

సూ. అన్యస్మాత్ సౌలభ్యం భక్తౌ (నార. ౫౮.)

సూ. పరమాత్మ ప్రాప్తిసాధనములైన గుణ యోగకర్మజ్ఞానముల కంటెభక్తి చాల సులభమైనది.

భక్తిని పొందుటకు విద్యగాని ధనముగాని ఉన్నత కులముగాని వర్ణాశ్రమ ధర్మాచరణముగాని వేదశాస్త్రాధ్యయనముగాని కఠోర తపస్సుగాని వివేకముగాని అవసరములేదు. యోగము హఠయోగాది ప్రక్రియలచే కష్టభూయిష్ఠము. కర్మ - వైదిక లౌకికాది బహువిధమైనది. జ్ఞానము ఉపనిషద్వేదాంత శాస్త్రాది పరిశీలనచే ననేకవిధము. భక్తిమార్గమో పరమేశ్వరార్పణ బుద్ధితో తన్మయభావనము గాన పరమ సులభమని భావము.

సూ. ప్రమాణాంతరస్యానపేక్షత్వాత్. స్వయం ప్రమాణత్వాత్. (నార. ౫౯.)

సూ. భక్తి యితరప్రమాణాపేక్షగలదిగాదు గావున స్వయముగనే ప్రమాణము గలదిగాన అది పరమసులభమైనది.

భక్తుడు పరమేశ్వరునికి తన్ను అర్పించును ఆనందించును పులకాంకితుండగును. నిశ్చేష్టుండగును భక్తిపరవశుండై యానందించును. ఇట్లు ఆనందము పొందుటతోనే యనుభవించును. దీనికి ఇతర ప్రమాణముల పని లేదు. తానే ప్రమాణము.

సూ. శాంతిరూపాత్ పరమానంద రూపాచ్చ. (నార. ౬౦)

సూ॥ భక్తి శాంతిరూపమైన దగుటవల్లను, పరమానందరూపమైన దగుటవలనను భక్తియే సులభమైనది.

మూ. లోకహానౌ చింతా న కార్యా, నివేదితాత్మ లోకవేదత్వాత్.
(నార. ౬౧)

సూ. భగవంతునికై తన లౌకిక వైదిక విషయములను తన సర్వస్వమును ఇదివరకే అర్పించెను గాన భక్తునికి ఇంక లోకహాని కలుగునన్న చింతయు చేయరానిది.

మూ. న తదసిద్ధౌ లోక వ్యవహారో హేయః కింతు ఫలత్యాగస్తత్సాధనం చ కార్యమేవ.
(నార. ౬౨)

సూ. ఆ భక్తియందుఁ పరిపూర్ణత సిద్ధింపనంతవరకు లోక వ్యవహారమును వదలరాదు. కాని భక్తికి సాధనమైన కార్యఫలత్యాగము మాత్రము ఆచరింపవలసినదే.

మూ. స్త్రీ, ధన, నాస్తిక, వైరి చరిత్రం న శ్రవణీయం.
(నార. ౬౩)

సూ. ఆ లోకవ్యవహారములోఁగూడ స్త్రీ ధన, నాస్తిక శత్రు చరిత్రలు వినరాదు.

మూ. అభిమానదంభాదికం త్యాజ్యం (నార. ౬౪)

సూ. అభిమానము గర్వము మొదలగువానిని విడువవలయును. సంపద, సంతతి, శక్తి, పాండిత్య విద్యాబుద్ధి కుల వర్ణాశ్రమాచార రూప పరపురుషార్థ, జ్ఞాని బంధుకాద్యభిమానములను విడువవలయును. చివరకు నేను అభిమానము లేనివాఁడను అను నభిమానమును గూడ

విడువవలయును. ధర్మాత్ముఁడను భక్తుఁడను త్యాగిని అని పైకి ఈ మొదలుగాఁ గనిపింపఁజేయు డంభమును విడువవలెనని గీతలోఁ జెప్పఁబడిన దైవ సంపదను గ్రహించి అసుర సంపదను విడువవలెనని తెలియునది.

నిర్భీతి చిత్తశుద్ధియు....భూతదయయచాపల్యము లౌల్య మార్దవ ప్రతతుల్
"అక్రోధంబున్ వినయంబున్, తైజస్యమోర్పు శుచితముల్
ఈ యవి దైవ సంపద, గల్గువాఁడొందు సద్గుణా!
"డంభంబు స్వాభిమానంబు, పారుష్య క్రోధ గర్వముల్
అజ్ఞానంబివి యాసుర సంపదగల్గు వానికౌ,
ముక్తికౌ దైవసంపద, యాసురి బంధకారియౌ".

(తెనుఁగు గీత ౧౬. ౧.)

సూ. తదర్పితాఖిలాచారః సన్ కామ క్రోధాభి మానాదికం తస్మిన్నేవ కరణీయం.

(నార. ౬౫.)

సూ. తన సకల కర్మలను భగవదర్పణము చేసినవాఁడై చివరకుఁ గామక్రోధాభిమానాదులను గూడ ఆ భగవంతుని యందె యుంచవలయును.

యశోద గోపికలు హిరణ్యకశిపుఁడు శిశుపాలుఁడు కంసుఁడు మొదలగు వారిట్లే కామక్రోధాదులను భగవంతునిపై నుంచిరి.

ఆ. వె. బాంధవమున నైనఁ బగనైన వగనైనఁ
ప్రీతినైనఁ ద్రాణభీతినైన
భక్తినైన హరికిఁ బరతంత్రులై యుండు
జనులు మోక్షమునకుఁ జనుదురధిప.

(భాగ. ౧౦. పూ. ౯౦౫.)

అట్లే తల్లి తనకొడుకుమీఁదను కొడుకు తన ప్రియమైన తల్లిమీఁదను వాత్సల్యభక్తి, కామ క్రోధాదులు చూపుదురు. అట్లే భక్తులును చూపుదురని భావము

సర్వము భగవంతునికర్పించిన భక్తుల చరిత్రలు వింతగానుండును.

"రామ యిటులేమిరా నిరపరాధుని దుర్జను లేచుచుండఁగా
నేమి యెఱుఁగనట్టుల సహించుక యున్నదినేమి చెప్పరా
నీ మది కింతనపాయముగు చే యుఁక చెప్పరు నాకు దయతోల్
కోమల నీలవర్ణ! రఘుకుంజర! మద్గతి జానకీపతి!

కైదులో రామునిపై రామదాసు విసుగుకొనును.

"పిలిచినఁ బల్కవేమి నను ప్రేమను గన్నులఁ జూడవేమి, నేఁ
దలఁచిన తప్పులన్ని మది తప్పక చూపెదవేమి యయ్యయో
వలువలు నీ కెదిక్కముచుఁ బట్టితి నీ పదపద్మయుగ్మముల్
బలుచఁదనంబుఁ జేసినను బాములఁ బెట్టకు జానకీపతి :"

అని దైన్యముతోఁ జెప్పును.

రాగము - సావేరి - చాపు తాళము.

"సీతా రామస్వామి! చేసిననేరములేమి! ఖ్యాతిగ
నీ పద కంజయుగమునే ప్రీతిగఁ దలఁపక ఖేదమొంచితిని ॥సీత॥
రంగుగ నా పతిభ్రేమకు రత్నపుటుంగరములు చిన్నదిగితినా
సంగతి బంగరు కాలువ హారా లంగీల్ నడికట్లడిగితినా
చెంగటి భూసురపుంగవు చెన్నఁ చెవులకు చౌకట్లడిగితినా
ముంగర గొలుసులు ముత్యపు సరములు వంగనలకు చిన్నదిగితినా
॥సీత॥

వేడుకతో నవరత్నంబులు తాపిన హేమ కిరీటం బడిగితినా,
కోమలముగ నా మెడలో నుప్పు దామములిమ్మని యడిగితినా
మోమోటంబిడకుండగ నీదగు మురుగులు గొలుసులు నడిగితినా
శ్రమలేక నా ! మీకు సేవించుటకై ఘనముగరమ్మని పిలిచితిగాని
సీతా।

అని యిత్యాదికముగ రామదాసు గట్టిగా మాట్లాడును.

"ఓ రామా పలుకే బంగారమాయెనా కోదండపాణి
పలుకే బంగారమాయెనా పిలిచిన పలుకవేమి"

అని యధికారముతో నడుగును.

"ఇక్ష్వాకుకుల తిలక యికనైన పలుకవె రామచంద్రా !
నన్ను రక్షింపు మింకనో రఘుకుల తిలక ! (ఓ) రామచంద్రా !
చుట్టు ప్రాకారములు సొంపుతో గట్టిస్తి రామచంద్రా !
ఆ ప్రాకారానికి బట్టె పదివేల వరహాలు రామచంద్రా !"

అని ప్రతిమాలుకొనును. అయినను రాముడు వినవపుడు—

"విడియమేం నీక మోహముచ్చి నీ నడుగు దాటితిరా
తరనాయెను నే నోర్వలేను రొకకనము దాచుకోరా !"

అని యిట్లు గర్జించి పలుకును. చివరకు—

రాగము - వరాళి - చాపుతాళము

అడుగు దాటి కదలనియ్యను, నా శరణయమియ్యక నిను విడువను
।అడుగు।

గడియగడియకు తిరిగి తిరిగి-యుద్ధగతిని వేసరిలవచ్చితి
దడుపు దప్పిన నేను నీకు అపరాధములు సేయుదును నిను
కుదురుగఁ గూర్చుండనియ్యను నీకుఁ గోపమువచ్చిన భయపడను
ఇది మదిని నెఱిఁగియు నింక నీ మొగమోటమేమియు లేకుగద నా
హృదయ కమలమందు నీ మృదు-పదములను బంధించి వేయుదును
||అడుగు||

రేపు మాపని జరిపినను—నే-రావుఁ జేసెదు బాధనుగాను
ప్రాపు నీవని నమ్మి కొలిచితి పాపముల వెడఁబాసి దయతో
దేవదేవ నీదు మోమిటు మూసకుండిన నోర్వఁజాలమి
||అడుగు||

పతితపావన బిరుదులేదా నన్ను పరిపాలన సేయరాదా
ప్రతిదినంబును దేవతలు భూ-పతివటంచు వేడినను నీ-
హితవు జనములువచ్చి నన్ను వేడికొనినను విడువ విన్ను
||అడుగు||

రాక్షసాంతక సీతారమణా! సారసాక్ష! సద్గుణ భక్తభరణా
ఈ క్షణంబున దీనజనుఁడని మోక్షమియ్యక యుంటివైనను
సాక్షిఁబెట్టి వేఁడు వేలోక దీక్షతో సాధింతు నిన్నూ
||అడుగు||

భూమిజాప్రాణవల్లభా! రామ! భువనత్రయనుత! భక్తపోషా!
భూరిమిగ నిను విడిచిపెట్టను ధరణిలో భద్రాద్రిరాఘవా
రామదాసుఁడనని నామము మాటు పేరునఁ బిలువునన్ను
||అడుగు||

అని విరోధించుము. ఇంక

"రామా! నీచే నేమి కాదుగా - సీతాభామామాత్రైనఁ జెప్పరాదుగా
పామరులు నన్ను పలుబాధలుపెట్టగా మొరాలకించి
ప్రేమమైనఁ గావవు రామా! శరచాపముల దక్కి దప్పిన
నీ శౌర్యము కలదే శౌరీ.

అని సీతద్వారా చెప్పించఁదలఁచురు.

రాగము–కాంభోజి ఆదితాళము.

నను ప్రోవమని చెప్పవే సీతమ్మతల్లీ! నను ప్రోవమని చెప్పవే
నను ప్రోవమని చెప్పు నారీశిరోమణి జనకుని కూఁతురా!
జనని జానకమ్మ అని సీతను ప్రార్థించును.

ఇట్లు భక్తుల చరిత్రలు విలక్షణమై యుండును.

సూ. త్రిరూప భంగపూర్వకం నిత్యదాస నిత్యకాంతా భజనాత్మకం వా ప్రేమైవకార్యం ప్రేమైవకార్యం. (నార.౬౬)

సూ. స్వామి, సేవకుఁడు, సేవ, పతి, పత్ని, పతిసేవ మొదలగునవిగా నిట్టి మూఁడు రూపములను వీడి నిత్యము దాసరూపముగాను, నిత్యము కాంతారూపముగను సేవించెడి ప్రేమయె భగవంతునిపైని చేయవలయును, అట్టి ప్రేమయె భగవంతునిపైని చేయవలయును,

"కృష్ణభక్తిః కృష్ణ దాస్యం పరేషుచ పరం పరం
శ్రేష్ఠా పంచవిధా ముక్తేర్హరిభక్తిర్గరీయసీ
బ్రహ్మత్వాదపిదేవత్వా దింద్రత్వా దమరాదపి
అమృతాత్ సిద్ధిలాభాచ్చ హరిదాస్యం సుదుర్లభం"

ప్రకరణము

కృష్ణభక్తియు కృష్ణదాస్యమును వరములలో గొప్పవరము. పంచవిధమైన ముక్తికంటె శ్రేష్ఠమైన హరిభక్తి గొప్పది. 1 బ్రహ్మత్వము 2 దేవత్వము 3 ఇంద్రత్వము 4 అమరత్వము 5 అమృతరూపమైన సిద్ధిలాభము అను పంచవిధ ముక్తులకంటె హరిదాస్యము సులభము. (బ్రహ్మవైవర్తము. కృ. ౯౭. ౯)

మూ. భక్తా ఏకాంతినో ముఖ్యాః (నార. ౬౭)

సూ. భగవంతునియందు అనన్యభక్తిగలవారె శ్రేష్ఠులు.

మూ. కంఠావరోధరోమాంచాశ్రుభిః పరస్పరం లపమానాః పావయంతి కులాని పృథివీంచ. (నార. ౬౮)

సూ. అట్టి భక్తులు గద్గదస్వరములతో పులకాంకురములతో ఆనందబాష్పములతోఁ గూడి పరస్పరము సంభాషించుకొనుచుఁ దమ కులములను భూమిని పవిత్రము చేయుదురు.

మూ. తీర్థీకుర్వంతి తీర్థాని, సుకర్మీకుర్వంతి కర్మాణి, సచ్ఛాస్త్రీ కుర్వంతి శాస్త్రాణి. (నార. ౬౯)

సూ. అట్టి భక్తులు క్షేత్రములను సుక్షేత్రములుగను, కర్మలను సత్కర్మలుగను, శాస్త్రములను సచ్ఛాస్త్రములుగను చేయుదురు.

మీయందు విష్ణుండు మెఱయుచుండు గాన
మీర తీర్థంబులు మీకంటె మిక్కిలి
తీర్థంబులున్నవే తెలియఁగూడ
గీ. వేఱ తీర్థంబు లవనిపై వెదుకనేల
మిమ్ముఁబోఁటిగని భావించుకొనరాదు

(భాగ. ౧. ౩౬౫)

మూ. తన్మయాః (నార. ౭౦)

సూ. ఆ భక్తులు తమ సర్వస్వమును భగవంతునికి అర్పించి భగవన్మయులై తాను తాక అన్నిటిని పవిత్రము చేయుదురు.

కన్నులు మూసికొని భక్తితో గానముచేయుటలో బాహ్యవిషయములను గ్రహించు కనులు చెవులు మనస్సు లయమొంది ఆ పరమేశ్వరునియందు కలిసిపోవునో అప్పుడు వారు తన్మయులగుదురు.

మూ. మోదంతే పితరో, నృత్యంతి దేవతాః
సనాథా చేయం భూర్భవతి. (నార. ౭౧)

సూ. అట్టి భక్తులను గని తల్లిదండ్రులు ఆనందింతురు. దేవతలు నాట్యములు చేయుదురు. ఈ భూమియు సత్ప్రభువుగలదగును.

మూ. నాస్తి తేషు జాతి విద్యారూపకుల ధనక్రియాది భేదః (నార. ౭౨)

సూ. అట్టి భక్తులలో జాతినిబట్టిగాని, విద్యనుబట్టిగాని రూపమునుబట్టిగాని కులమునుబట్టిగాని ధనమునుబట్టిగాని కర్మలు మొదలగు వానిని బట్టిగాని భేదము లేదు.

వైష్ణవ గ్రంథములలో ఈ క్రింది ౬౪ అపరాధములు చేయరాదని చెప్పబడెను. ౧ భగవంతుని సేవ యొక్క చిన్న దేవతయని గాని యొక తత్త్వమనిగాని తలంచుట. ౨ వేదములను సామాన్య గ్రంథములని పాదు చేయుమనిని తలంచుట. ౩ భక్తులలో జాతిభేదబుద్ధి. ౪ గురువును సామాన్య మానవునిగా తలంచుట. ౫ భగవంతుని ప్రతిమను కొయ్యరాయి. లోహము మట్టి రాగిమము అని తలంచుట. ౬ భగవ

త్ప్రసాదమును సామాన్య పదార్థ మనుకొనుట. ౭ భగవంతుని చరణామృతమును మామూలు నీరు అనుకొనుట. ౮ తులసి మొక్కను మామూలు మొక్క అనుకొనుట ౯ గోవును మామూలు పశువనుకొనుట ౧౦ భాగవతమును గీతను (ఇతర పవిత్రగ్రంథములను) మామూలు పుస్తకములనుకొనుట ౧౧ దైవలీలలను మామూలు పనులుగాఁ దలఁచుట ౧౨ భగవల్లీలను సాంసారిక ప్రేమగాఁ గాని స్త్రీసుఖముగాఁ గాని తలఁచుట ౧౩ గోపికలను పరస్త్రీలుగాఁ దలఁచుట ౧౪ రాసలీలలను కామచేష్టగా తలఁచుట ౧౫ భగవంతుని మహోత్సవములో అంటరానితనము పాటించుట ౧౬ ఈశ్వరుని శాస్త్రము లను నమ్మక నాస్తికులగుట ౧౭ సందేహముతో ధర్మాచరణము చేయుట ౧౮ ధర్మాచరణలో అలసత్వము ౧౯ భక్తులను మామూలు విషయములపై నడపుట ౨౦ సాధుమహాత్ముల గుణదోషములను పరిశీలించుట ౨౧ తనను ఉత్తములనుకొనుట ౨౨ ఏ దేవతనైనను ఏ శాస్త్రమునైనను నిందించుట ౨౩ భగవంతుని మూర్తియెదుట పీటవేసికొని (గర్వముతో) కూర్చుండుట ౨౪ భగవంతుని మూర్తి యెదుట చెప్పులతో నడచుట ౨౫ భగవంతుని మూర్తియెదుట మాల ధరించుట ౨౬ భగవన్మూర్తి యెదుట కఱ్ఱపుచ్చుకొని వెళ్ళుట ౨౭ భగవన్మూర్తి యెదుట నల్లని వస్త్రములను ధరించుట ౨౮ మొగము కడుగుకొనకుండ వెళ్ళుట ౨౯ మలమూత్రాదికర్మల పిదప వస్త్రములు మార్చక గుడిలోనికి ప్రవేశించుట ౩౦ భగవన్మూర్తి యెదుట తాంబూలసేవనము ౩౧ గట్టిగా నవ్వుట ౩౨ చెడ్డ చేష్టలు చేయుట ౩౩ స్త్రీలచుట్టు తిరుగుట ౩౪ కోపపడుట ౩౫ భగవన్మూర్తి యెదుట ఇంకొకరికి నమస్కరించుట ౩౬ దుర్గంధ వస్తువు తిని వాసన పోకముందె గుడిలోనికి వెళ్ళుట ౩౭ మత్తుపదార్థముల సేవించుట ౩౮ ఎవరినైన అవమానింపుట కొట్టుట ౩౯ కామక్రోధాదులు చేయుట

౪౧ అతిథులను సాధులను ఆహ్వానించకపోవుట ౪౨ తన్ను భక్తునిగా ధర్మాత్మునిగా సాధువునుగాఁ దలఁచుట ౪౩ నాస్తిక, వ్యభిచారి హింసకులో మిథ్యావాదుల సంగము ౪౪ ఆపదలలో దేవునిపై నింద మోపుట ౪౫ పాపముకొఱకు ధర్మముచేయుట ౪౬ ఎవరికైన ఏదైన కష్టము చేసి తన్ను ధర్మాత్ముఁడనుకొనుట ౪౭ స్త్రీలను పుత్రులను కుటుంబమును ఆశ్రితులను దీనులను సాధువులను పోషింపకపోవుట ౪౮ ఏదైన వస్తువును భోగ్యముగా నెంచి భగవంతునికి నివేదనము చేయుట, లేక నివేదన చేయక భుజించుట ౪౯ తన యిష్ట దేవత పేరుతో పొట్టుపెట్టుకొనుట ౫౦ ధర్మమును దేవుని పేరును అమ్మి ధనము సంపాదించుట ౫౧ తన యిష్టదేవతను విడిచి రెండవవారితో ఆశపెట్టుకొనుట ౫౨ శాస్త్ర మర్యాదను దాటుట ౫౩ బ్రహ్మజ్ఞానము లేకుండనె బ్రహ్మజ్ఞానిగా ప్రవర్తించుట ౫౪ సంప్రదాయభేదముచే విష్ణుభక్తులలో తారతమ్య భేదము చూపుట ౫౫ భక్తునియెడ దేవతాసమానముగ ప్రవర్తించుట ౫౬ అవతారముల లీలలలో తారతమ్యము చూపి వానిని నిందించుట ౫౭ వేరేలోకమునకైనను మీరె దేవులు అని యనుట ౫౮ భగవంతుఁడు ఎవరికో యొకరికి సుఖము చేయునని పొరపాటుచేనైన తలఁచుట ౫౯ లోభముచేత ఎవరికైన భగవత్ప్రసాదమునుగాని చరణామృతమునుగాని యిచ్చుట ౬౦ భగవంతుని చిత్రములను ప్రతిమలను నామములను అవమానించుట ౬౧ ఏ ప్రాణికైనను ఏ విధముగానైనను కష్టమునుగాని భయమునుగాని చూపుట అహితము చేయుట ౬౨ తర్కవితర్కములతో తడి సిద్ధాంతమును స్థాపనచేయక గాని ఆస్తికత్వమును విడచుట ౬౩ భగవంతుని యవతారముల అద్భుత కర్మలను మామూలుగాఁ దలఁచుట ౬౪ భగవంతుని యుగళరూపములో ద్వైతబుద్ధి. ఈ యపరాధములుగలుగకుండ భక్తుఁడు జాగరూకత వహింపవలయును.

మూ. యతస్తదీయాః (నార. ౭౩)

సూ. ఏలయనఁగా భక్తులు భగవంతునివారేగదా.

(ఇది ఎనిమిదవ ప్రకరణము)

## భక్తితత్త్వ దర్శనము

## తొమ్మిదవ ప్రకరణము

### ప్రేమస్వరూపము అనిర్వచనీయము

మూ. భజనీయేనా ద్వితీయమిదం కృత్స్నస్య తత్స్వరూపత్వాత్ (శాం. ౮౪)

సూ. సమస్తము భగవంతుని స్వరూపమగుటవలన ఈ ప్రపంచమంతయు భజింపదగిన భగవంతునితో అభిన్నమైనది.

మూ. తచ్ఛక్తిర్మాయా జడసామాన్యాత్ (శాం. ౮౫)

సూ. ఇతరమైన జడప్రపంచముతో సమానమగుటవలన ఆ భగవంతుని శక్తియగు మాయయును భగవంతునితో అభిన్నమైనది.

సూ. వ్యాపకత్వాద్వ్యాప్యానాం (శాం. ౮౬)

సూ. వ్యాప్యములగు వస్తువులు వ్యాపకములగుటవలన భగవంతునితో అభిన్నములైనవి.

మూ. న ప్రాణిబుద్ధిభ్యోఽసంభవాత్ (శాం. ౮౭)

సూ. అసంభవమగుట వలన ఏదో యొక ప్రాణియొక్క బుద్ధులనుబట్టి యీ సృష్టికాలేదు.

ఇంత క్రమముతో ఇంత నియమముతో ఇంత సృష్టిని భగవంతుడు కాక యింక నెవ్వడును చేయుట అసంభవమని భావము.

మూ. విద్యాహ్యోద్యాపకం ప్రతీత్య నిర్మిమీతే పితృవత్ (శాం. ౭౮)

సూ. ఉన్నత స్థూలసూక్ష్మాది రూపముగా ఈ ప్రపంచమును సృజించి, తండ్రి కొడుకును గని తాని విద్యాబుద్ధులను గరపినట్లు భగవంతుడు ప్రపంచమునకు కర్తవ్యమును తెలుప వేదశాస్త్రములను నిర్మించెను.

మూ. మిశ్రోపదేశాన్నేతి చేన్న స్వల్పత్వాత్ (శాం. ౮౦)

సూ. వేదములలో ధర్మోపదేశముతోపాటు హింసామయ యాగకర్మ ముపదేశించి ధర్మాధర్మమిశ్రము ఉపదేశించుట వలన భగవంతుడు తండ్రివంటి వాడు కాడు అన్నచో అట్లనరాదు అందున్న హింస స్వల్పము

మూ. ఫలమస్మాద్బాదరాయణో దృష్టత్వాత్ (శాం. ౮౧)

సూ. లోకములో శుభాశుభకర్మలకు ఫలము రాజాదు లిచ్చు నట్లు దృష్టమగుటవలన, మన శుభాశుభకర్మలకు ఫలము ఈ పరమేశ్వరుని వలననె యగునని వ్యాసుడు చెప్పెను.

బ్రహ్మసూత్రములో ఈశ్వరుని వలన జీవునికి ఐశ్వర్యాదులు కలుగు చున్నట్లు (బ్రహ్మసూ. ౧. ౧. ౨) చెప్పెను.

మూ. వ్యుత్క్రమాదప్యయస్తథా దృష్టం (శాం. ౮౨)

సూ. విపరీతక్రమము వలన భూతములు తమ కారణములో లయించును అట్లను [illegible].

కుండ భగ్నమై మట్టిలోఁ గలిసినట్లు పృథ్వి జలములోను జలము అగ్ని లోను, అగ్ని వాయువులోను వాయువు ఆకాశములోను లయించునని తెలియునది.

మూ. తదైక్యం నానాత్మత్వకత్వ ముపాధియోగ హానా దాదిత్య వత్. (శాం. ౯౬)

సూ. జలపూర్ణఘటోపాధులలో ప్రతిబింబించి అవి పోఁగా తన యందే యేకమైన సూర్యునివలె జీవాత్మోపాధులున్నపుడు నానాత్వ మును అవిపోఁగా ఏకత్వముగలిగిన భగవంతునకు నైక్యమొందును.

మూ. పృథగసతి చేన్న పరేణా సంబంధాత్ ప్రకాశానాం. (శాం. ౯౭)

సూ. జీవులు బద్ధులుగాను ముక్తులుగాను ఉండుటవలన జీవులు పరమేశ్వరునికంటె వేఱు అన్నచో అట్లు అనరాదు. ప్రకాశరూపమైన జీవులకు స్వయంప్రకాశమైన పరమాత్మతోఁగూడ ద్రష్టృ దృశ్యరూప ముగా సంబంధము లేకపోవుచున్నది. కనుక.

మరి చైతన్య ప్రకాశరూపముగా జీవులు ఈశ్వరునితో అభిన్నమైనవి. బద్ధులు ముక్తులు అను కల్పన అజ్ఞానవశమైనదని భావము.

మూ. న వికారిణ స్తుకరణ వికారాత్ (శాం. ౯౮)

సూ. జీవులు సుఖదుఃఖాదులనుబట్టి వికారగుణములు గలవి మాత్రము గావు. అవి సాధనమైన యంతఃకరణ వికారము వలన వికారులగుచున్నవి గాని ఆత్మవలనఁగావు.

72



సూ. అనన్య భక్త్యా తద్బుద్ధి ర్బుద్ధిలయా దత్యంతం.

(శాం. ౯౬)

తా. భగవంతునియందు అనన్యభక్తిచేత అత్యంతము జీవుని బుద్ధి లయమగుటచేత పరమాత్మబుద్ధి కలుగుచున్నది.

సూ. ఆయుశ్చర; మితరేషాం తు హాని రనాస్పదత్వాత్.

(శాం. ౯౭)

తా. పరమభక్తి సిద్ధించినపిదప ముక్తిపొందుటకు ఆయు వుండుటయే యాలస్యము. ఆయువు పూర్తికాగా ఇతర కర్మములకై ఆధారము లేకపోవుట వలన నాశము గలుగును.

సూ. సంసృతిరేషామభక్తిః స్యాన్నాజ్ఞానాత్ కారణాసిద్ధేః

(శాం. ౯౮)

తా. ఈ జీవులకు భక్తి లేకపోవుటయే సంసారము. అజ్ఞానము వలన సంసారమగునని యనరాదు. ఏ జీవికిని ఏదో కొంత జ్ఞానము ఉండును గాన అజ్ఞానమూల కారణము సిద్ధించుటలేదు గాన.

సూ. త్రీణ్యేషాం నేత్రాణి, శబ్ద లింగాక్ష భేదాద్రుద్రవత్.

(శాం. ౯౯)

తా. రుద్రునికి మూడు కన్నులున్నట్లు ఈ జీవులకు శబ్దము అనుమానము ప్రత్యక్షము అను మూడు ప్రమాణ రూపనేత్రములు గలవు.

వస్తుతత్త్వమును తెలియుటకు ప్రత్యక్షము (ఇంద్రియ విషయ సంనికర్షము) అనుమాన ప్రమాణము, శబ్దము (వేదశాస్త్రాది యథార్థవాక్యములు) అను ప్రమాణములు) అను ప్రమాణములు నేత్రములువలె నుపయోగించునని భావము.

మూ. అపి త్రిలోకాద్యా వికారాః సృష్ట్యా క్రియాఫల సంయోగాత్.

(శా॰ ౧౦౦)

తా. ఉత్పత్తి వినాశములు వానిద్వారా క్రియాఫలసంయోగ ముండుట వలన వికారములగుచున్నవి.

ఉత్పత్తిక్రియకు ఫలము ప్రకటమగుట, వినాశక్రియకు ఫలము అవ్యక్తమగుట. ఈ క్రియాఫలములకు దేశ.కాల విశేషములనుబట్టి కలుగు సంయోగమునే ఉత్పత్తి యని వినాశమని యందురు. పరమభక్తి వలన తత్త్వజ్ఞానము ఉదయించఁగా వికారబుద్ధిలయమగును. మఱి యన్నిచోట్ల పరమాత్మ సాక్షాత్కారము కలుగును. కాన భక్తిని ఆశ్రయించవలెనని భావము.

(ఇది తొమ్మిదవ ప్రకరణము)

## భక్తితత్త్వ దర్శనము

## పదవ ప్రకరణము

### వాదము చేయరాదు

మూ. వాదో నావలంబ్యః (నారద ౭౪)

సూ. భక్తుఁ డెప్పుడును వాద వివాదములలోఁ బడరాదు. వాద వివాదములలోఁ బడినచో అహంకారము ద్వేషము క్రోధము హింస వైరము మొదలగునవి పెరుగును గాన వాని జోలికిఁ బోరాదని భావము.

మూ. బాహుల్యావకాశాదనియతత్వాచ్చ. (నార. ౭౫)

సూ. వాదవివాదములలోఁ బడినచో అవి బహుళమగుట కవకాశముండుట వలన, ఆ వాదము వాదిబలమునుబట్టి నియతమైనది కాకపోవుట వలనను అందు పడరాదు.

కనుకనే బ్రహ్మసూత్రములలో 'తర్కాఽప్రతిష్ఠానాత్' (బ్రహ్మ సూ. ౨. ౧. ౧౧.) తర్కము నిలుకడలేనిది కనుక అది ప్రమాణముగాదు అని వ్యాసుఁడు చెప్పెను.

మూ. భక్తి శాస్త్రాణి మననీయాని తదుద్బోధక కర్మాణ్యపి కరణీయాని. (నార. ౭౬)

సూ. భక్తిని తెలుపు శాస్త్రములు మననము చేయఁదగినవి. దాని నుద్బోధించు కర్మలును చేయఁదగినవి.

భక్తి ప్రాప్తికై ఈ క్రిందఁ గొన్ని ప్రధానకర్మలు చెప్పఁబడుచున్నవి.

౧. వర్ణాశ్రమ ధర్మాచరణము, యజ్ఞ దాన తపస్స్వాధ్యాయాదులను ఆచరించుట

౨. సదాచార పాలనము.

౩. సత్సంగము. భగవద్గుణ శ్రవణ మనన కీర్తనలు.

౪. భగవన్నామ జపస్మరణాదులు.

౫. భగవంతుని స్తుతి, ప్రార్థనా నమస్కారాదులు.

౬. సాధు భక్తుల సేవయు తదాజ్ఞాపాలనమును.

౭. తీర్థయాత్రా సేవనము.

౮. దీనజన సేవ, వారిపైని దయ

౯. సర్వకర్మలు భగవంతుని కర్పించుట.

౧౦. అన్ని ప్రాణులందు భగవంతునిఁ జూచుట.

చ. అనిశము సర్వభూతహృదయాంబుజ వర్తియనంతనర్చ నీ
యు నను, నవజ్ఞ చేసి మనుజుండొగి మత్ప్రతిమార్చనా విడం
బనమున మూఢుఁడై యుచితభక్తిని నన్ను భజింపఁ జేని న
మ్మునుఁగుడు భస్మకుండమున మానక వ్రేల్చినయట్టి వాఁడగున్.

(భాగ. ౩. ౯౬౧)

"ఏ ప్రాణుల ద్వేషింపక, స్నేహంబు దయ గల్గియున్
మమత్వాహంకృతుల్ వీడి, సుఖదుఃఖాలఁ దుల్యులై
తుష్టులై యొప్ప యుక్తులై, వశులై స్థిరబుద్ధులై
మనోబుద్ధుల్ నా కర్పించు, భక్తుల్ నాకుఁ బ్రియుల్ సుమీ
దుఃఖేచ్ఛల్ వీడి శుచులై సమర్థులై తటస్థులై
కర్మఫలంబులన్ వీడు, భక్తుల్ నాకుఁ బ్రియుల్ సుమీ.

(శ్రీ తెనుఁగు గీత ౧౨)

“ద్విషతః పరకాయే మాం మానినో భిన్నదర్శినః।
భూతేషు బద్ధవైరస్య న మనః శాంతి మృచ్ఛతి”.

“పరశరీరమున నన్ను ద్వేషించి మానినులై భిన్నదర్శులై, భూతము లందు బద్ధవైరులైనవానికి శాంతి గలుగదు.”
(భాగ. ౩. ౨౯. ౨౩)

త్వయి మయి చాన్యత్రైకో విష్ణుః;
వ్యర్థం కుప్యసి మయ్యసహిష్ణుః భజగోవిందం.

“నీలో నాలో నెట నీశుఁడె, కోపించి నాపయి నూరక యలిగెదు
నిఖిలప్రాణుల నన్నిచూడుము. విడువుము యెల్లెడ వేఱు భ్రాంతిన్.
(నా తెలుగుసేతన్ లోనిది)

ఇత్యాదికములు మనము చేయఁదగినవి.

సూ. సుఖదుఃఖేచ్ఛా లాభాదిత్యక్తే కాలే ప్రతీక్ష్య మాణే క్షణార్ధమపి వ్యర్థం న నేయం.
(నార. ౭౭)

వ్యా. సుఖమును దుఃఖమును ఇచ్చును లోకము మొదలగు వానిని త్యజింపఁగల్గిన కాలమును నిరీక్షించుచు అర నిముసముగూడ భగవద్భజన లేకుండ వ్యర్థముగా గడపరాదు.

“కనుచుండన్ నశియించునాయు విదె, యింకన్ లోలలోకబ్బియా
వనఁ బొందఁగన్, మరలిరావు, చన్నదినముల్, భజింపఁ గాలంబెయ్యం
తను, నా భక్తి తరంగ భంగముల మేల్ ప్రాణములిట్టి చనున్
గమకన్ బిన్ శరణొందునన్ శరణదా! కాపాడు కాపాడుమీ.

అని తలఁచి ప్రతిక్షణమును భగవంతుని భజింపవలెను.

మూ. అహింసా సత్యశౌచ దయాస్తిక్యాది చారిత్ర్యాణి పరిపాలనీయాని. (నార. ౭౮)

సూ. అహింస, సత్యము, శౌచము, దయ యాస్తిక్యము మొదలగు సదాచారములు పాలించఁదగినవి.

మూ. సర్వదా సర్వభావేన నిశ్చింతితైర్భగవానేవ భజనీయః (నార. ౭౯)

సూ. ఎల్లప్పుడును ఎల్ల భావములతోను నిశ్చింతులై భగవంతునినే భజింపవలయును.

మూ. స కీర్త్యమానః శీఘ్రమే వావిర్భవతి, అనుభావయతి చ భక్తాన్. (నార. ౮౦)

సూ. ఆ భగవంతుఁడు కీర్తింపఁబడుచున్నవాఁడై శీఘ్రము గానే యావిర్భవించును ఆవిర్భవించి తన భక్తులను తన రూపము ననుభవింపఁజేయును.

"నాహం వేదైర్న తపసా నేజ్యయా నాపి తీర్థతః
సంతుష్యామి ద్విజ శ్రేష్ఠ యథానామ్నాం ప్రకీర్తనాత్"

"నామములను కీర్తించుటచే నెట్లు సంతోషము పొందుదునో అట్లు నేను వేదాలచేఁగాని తపముచేఁగాని యజ్ఞముచేఁగాని తీర్థములవల్లఁగాని సంతోషము పొందను బ్రాహ్మణ శ్రేష్ఠుఁడా!" అని సూక్తి

"ధ్యాయన్ కృతే యజన్ యజ్ఞైః త్రేతాయాం, ద్వాపరేఽర్చయన్
యదాప్నోతి తదాప్నోతి కలౌ సంకీర్త్య కేశవం,
(విష్ణుపు. ౬. ౨. ౧౭)

కలియుగమున ధ్యానించుచు త్రేతాయుగమున యజించుచు ద్వాపరమున అర్చించుచు దేనిని పొందునో కలియుగమున కేశవుని కీర్తించి దానిని పొందును.

"న దేశకాలనియమః శౌచాశౌచ వినిర్ణయః పరం సంకీర్తనాదేవ, రామరామేతి ముచ్యతే"

నామకీర్తనమునకు దేశకాలముల నియమములేదు శౌచాశౌచ నియమములేదు. రామరామ అని బాగుగా కీర్తించుటచే ముక్తిని పొందును.

రామాదినామములు కీర్తించుచు నామతత్త్వమును భగవత్తత్త్వమును తెలిసికొనుచు ఇదివరలో చెప్పినట్లు నామశ్రోతాదులను విడిచి భగవంతుని యందైక్యము కావలయును. లేక కేవలము నామకీర్తనలు చేయుచు తన ప్రవర్తన మార్చుకొనకున్నచో గ్రామఫోనులు మొదలగువానివలెనే వీనికి భక్తియు ముక్తియు సిద్ధింపదు. వాని జీవితము వ్యర్థమగును.

"నారాయణేతి శబ్దోఽస్తి, వాగస్తి వశవర్తినీ
తథాపి నరకే ఘోరే. పతంతీతి కిమద్భుతం"
"నారాయణ శబ్దముండె, చెప్పినట్లుగ వాక్కునున్
వినక ఘోర నరకానన్, పడెద రెంత వింతయో"

నారాయణాది నామములుగాక భావములను స్మరించుచున్నచో దాని వలన లాభము లేదు. కనుక నామములతోపాటు గుణాదులను కీర్తించి మననము చేసికొనుచు భక్తి ముక్తు లనుభవింపవలయును.

"సర్వేశ్వరః సర్వమయః, సర్వభూతహితే రతః
సర్వేషా ముపకారాయ, సాకారో౽భూన్నిరాకృతిః"
(భాగవతము)

"సర్వేశుఁడు సర్వమయుఁడు, సకల భూతరతుఁడు
సర్వుల యుపకృతికై, నిరూపుఁడొందె రూపమున్"

అట్టి నారాయణుని వివిధముగాఁ గీర్తింపవలయును.

"శ్రీకృష్ణ! గోవింద! హరే! మురారే,!
హేనాథ! నారాయణ! వాసుదేవ!
గోపేశ! గోపీశ! శబ్దార్థవేదాత్మన్
అనంత! నారాయణ! రక్షరక్ష"

"అచ్యుతున్ కేశవున్ రాము నారాయణున్
కృష్ణు దామోదరున్ వాసుదేవున్ హరిన్
శ్రీధరున్ మాధవున్ గోపికావల్లభున్
జానకీనాయకున్ రాముఁ గొల్తున్ మదిన్

"అచ్యుతున్ కేశవున్ సత్యభామాధవున్
మాధవున్ మోహనున్ రాధికారాధితున్
వల్లవీ వల్లభున్ యోగిజనదుర్లభున్
దేవకీనందనున్ కృష్ణుఁ గొల్తున్ మదిన్"

"శ్రీరామ! నారాయణ! వాసుదేవ!
గోవింద! వైకుంఠ! ముకుంద! కృష్ణ
శ్రీకేశవానంత! నృసింహ! విష్ణో!
నన్ బ్రోవు సంసార భుజంగదష్టున్"

"కృష్ణకేశవ కృష్ణకేశవ, కృష్ణకేశవ పాహిమాం
రామరాఘవ రామరాఘవ, రామరాఘవ రక్షమాం
సాంబ! సదాశివ! సాంబ! సదాశివ!
హర! హర! హర! సాంబసదాశివ!
సాంబ! సదాశివ! సాంబ! సదాశివ! సాంబ! శివా!

మహాదేవ! శివ! శంకర! శంభో!
ఉమాకాంత! హర! త్రిపురారే!
గంగాధర! వృషభధ్వజ! శూలిన్!
చంద్రమౌళి! జయ యమహారే!
గోవింద! గోవింద! హరే! మురారే!
గోవింద గోవింద! ముకుంద! శౌరే!
హరేర్నామ హరేర్నామ హరేర్నామైవ కేవలం
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ, నాస్త్యేవ గతిరన్యథా
హరిపేరే హరిపేరే, హరిపేరే యదాశ్రయేత్
కలిలో లేదు లేదోయి, లేదోయి వేఱుమార్గము,
కింకరిష్యతి సాంఖ్యేన, కింయోగైర్నరనాయక!
ముక్తిమిచ్ఛసి రాజేంద్ర కురుగోవింద కీర్తనం.

"సాంఖ్యంబుచే నేమిచేతు, యోగాల్ నేమిచేసెదు
ముక్తిన్ గోరుదేని రాజా! చేయుగోవిందకీర్తన్.

"శరణాగత దీనార్త పరిత్రాణ పరాయణే!
సకలార్తి హరే! దేవి! నారాయణి! నమోఽస్తుతే"
సూ. త్రిసత్యస్య భక్తిరేవ గరీయసీ భక్తిరేవ గరీయసీ.

(నార. ౮౧)

సూ. మూఁడు కాలములందును సత్యస్వరూపుఁడైన భగవంతుని భక్తియే గొప్పది భక్తియే గొప్పది.

సూ. గుణ మహాత్మ్యాసక్తి రూపాసక్తి పూజాసక్తి
స్మరణాసక్తి దాస్యాసక్తి సఖ్యాసక్తి కాంతాసక్తి
వాత్సల్యాసక్త్యాత్మ నివేదనాసక్తి తన్మయతాసక్తి
పరమవిరహాసక్తి రూపా ఏకధా ప్యేకాదశధా భవతి.

(నార, ౮౨)

సూ. ప్రేమరూపమైన భక్తి యొకవిధమైనదైనను ౧ గుణ మాహాత్మ్యాసక్తి ౨ రూపాసక్తి ౩ పూజాసక్తి ౪ స్మరణాసక్తి ౫ దాస్యాసక్తి ౬ సఖ్యాసక్తి ౭ కాంతాసక్తి ౮ వాత్సల్యాసక్తి ౯ ఆత్మనివేదనాసక్తి ౧౦ తన్మయతాసక్తి ౧౧ పరమవిరహాసక్తి యని పదునొకండు విధములుగ నుండును.

గుణమహాత్మ్యాసక్తి గలవారు :- నారద, వేదవ్యాస శుక, యాజ్ఞవల్క్య గార్గ ఋషులుండిరీవ సూత శౌనక శాండిల్య శ్రీహార్షభ పరీక్షిత్ ప్రభృతు లనేకయోగులు.

రూపాసక్తి గలవారు :- మిథిలానగర నాగరికులు, జనకుఁడు దండకారణ్యమునులు. వ్రజనారీమణులు. మొ.

పూజాసక్తి గలవారు :- శ్రీమహాలక్ష్మి పృథువు, భరతుఁడు. మొ.

స్మరణాసక్తి గలవారు :- ప్రహ్లాద, ధ్రువ సనకాదులు

దాస్యాసక్తి గలవారు :- హనుమంతుఁడు అక్రూరుఁడు విదురుఁడు. మొ.

సఖ్యాసక్తి గలవారు :- అర్జునుఁడు ఉద్ధవుఁడు సంజయుఁడు కుచేలుఁడు శ్రీదాముఁడు. మొ.

కాంతాసక్తి గలవారు :- అష్టమహిషులు.

వాత్సల్యాసక్తి గలవారు :- కశ్యపుఁడు అదితి, సుతప పృశ్నిమనువు శతరూప,దశరథుఁడు కౌసల్య,నందుఁడు యశోద దేవకీవసుదేవులు.మొ.

ఆత్మనివేదనాభక్తి గలవారు :- హనుమంతుడు, అంబరీషుడు, బలి, విభీషణుడు మొ. మొ.

తన్మయాసక్తి గలవారు :- యాజ్ఞవల్క్యుడు శుకుడు సనకాది జ్ఞానులు శాండిల్యుడు మైత్రేయుడు మొదలగు ప్రేమికులు మునులు. పరమవిరహాసక్తి గలవారు :- ఉద్ధవుడు గోపగోపికలు, మొ.

సూ॥ ఇత్యేవం వదంతి జనజల్పనిర్భయా ఏకమతాః కుమార వ్యాస శుక శాండిల్య గర్గ విష్ణు కౌండిన్య శేషోద్ధవారుణి బలిహనుమ ద్విభీషణాదయో భక్త్యాచార్యాః॥ (నార. ౮౩)

సూ. కుమారస్వామి, వ్యాసమహర్షి శుకుడు శాండిల్యుడు గర్గుడు సృష్టికర్తయైన విష్ణువు కౌండిన్యుడు. శేషుడు, ఉద్ధవుడు, అరుణి, బలి, హనుమంతుడు, విభీషణుడు మొదలగు భక్త్యాచార్యులు లోకుల నిందాస్తుతులను లెక్క పెట్టక ఏకాభిప్రాయులై యిట్లు భక్తి గొప్పదని చెప్పుచున్నారు.

సూ. య ఇదం నారదప్రోక్తం శివానుశాసనం విశ్వసితి శ్రద్ధత్తే స ప్రేష్ఠం లభతే స ప్రేష్ఠం లభత ఇతి. (నార. ౮౪)

సూ. ఎవడీ నారదప్రోక్తమైన శివానుశాసన (శుభానుశాసన) మ్మును విశ్వసించి శ్రద్ధగలిగియుండునో వాడు ప్రియతముడైన భగవంతుని పొందును ప్రియతముడైన భగవంతుని పొందును.

ఇతి

శాండిల్యనారదసూత్రములకు రచింపబడి, వర్ల నారాయణశాస్త్రి
అనే గురువరప్రసాదలబ్ధవిద్యుడును వెంకమాంబా
పుత్రుడునగు గణపతిశాస్త్రిచే నమువదింపబడిన
భక్తితత్త్వ దర్పణమందు పదవ ప్రకరణము
సర్వము సమాప్తము

....○....